
# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

బుధవారం 24, డిసెంబర్ 2025 | 16 పేజీలు

## నరసింహస్వామి అవతారంలో అభయమిచ్చిన భద్రాద్రి రామయ్య

మంత్రముగ్ధులను చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు

నేడు వామనవతారంలో స్వామి వారి దర్శనం

2వ పేజీలో...



# సింగరేణికి భవిష్యత్‌లో.. ఉజ్వల భవిష్యత్

2వ పేజీలో...

- ప్రపంచంతో పోటీ పడేలా సింగరేణి సంస్థను తీర్చిదిద్దుతున్నాం
- గ్రీన్ ఎనర్జీ రంగం వైపు సింగరేణి విస్తరణకు చర్యలు...
- సింగరేణి జి.ఎం. కార్యాలయం ప్రారంభోత్సవంలో డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క

సత్తుపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త

సింగరేణి సంస్థకు భవిష్యత్తులో ఉజ్వల భవిష్యత్తు ఉందని,ప్రపంచంతో పోటీ పడేలా సింగరేణి సంస్థను తీర్చిదిద్దుతున్నామని డిప్యూటీ సి.ఎం.భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. సత్తుపల్లి ,కిష్టారం గ్రామాల సమీప జె వి ఆర్ ఓ సి వద్ద మూడు కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన సింగరేణి జనరల్ మేనేజర్ నూతన కార్యాలయాన్ని మంగళవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయ నందు, సింగరేణి సిఎండి కృష్ణ భాస్కర్ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం, ఆర్థిక ,ఇంధన,ప్రణాలిక శాఖ మంత్రి మల్లుబట్టి విక్రమార్కకార్యాలయాన్ని ప్రారంభించారు.

అనంతరం జరిగిన కార్యక్రమంలోడిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ 137వ సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కార్మికుల మధ్య జరుపుకోవడం తనకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. సింగరేణి సంస్థ నేడు 45 వేల శాశ్వత ఉద్యోగులు, 40 వేల కాంట్రాక్టు ఉద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించిందని అన్నారు. థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అవసరమైన బొగ్గు సరఫరా చేస్తూ ప్రజల జీవితాలలో వెలుగులు నింపేందుకు సింగరేణి సంస్థ కృషి చేస్తున్నదని అన్నారు. తెలంగాణ ప్రాంతంలో ఉన్న విద్యుత్ కేంద్రాలు బొగ్గు వాడుకోవడం కాకుండా ఇతర రాష్ట్రాలకు కూడా మనం సరఫరా చేస్తున్నామని,





2వ పేజీలో...

# ప్రభుత్వ స్టాంపు పేపర్లతో.. ప్రయివేట్ దోపిడీ

- వంద రూపాయల స్టాంప్‌కి రెండింతల వసూలు
- కమిషన్ తక్కువ అంటూ వెండర్ల అడ్డగోలు
- దందాకావాలని స్టాంపుల బ్లాక్..
- వినియోగదారుల ఇబ్బందులు
- రిజిస్టర్ నిబంధనలు గాలికొదిలేసిన వెండర్లు
- ఫిర్యాదులున్నా కదలని రిజిస్ట్రేషన్ శాఖ
- అధికారుల నిర్లక్ష్యంతో కొనసాగుతున్న అక్రమాలు

ఖమ్మం, ప్రభాతవార్త సిటీ బ్యూరో : ఖమ్మం జిల్లాలో రిజిస్ట్రేషన్ స్టాంపుల విక్రయాల్లో తీవ్ర అవకతవకలు జరుగుతున్నాయి. వంద, యాభై, ఇరవై రూపాయల విలువైన స్టాంప్ పేపర్లను వెండర్లు అధిక ధరలకు విక్రయిస్తూ వినియోగదారులను నిలువునా దోచుకుంటున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు బదులు ఇష్టారాజ్యంగా అదనపు వసూలు చేస్తున్నారు. ఒక్కో స్టాంపుపై రూ.50 నుంచి రూ.100 వరకు అదనంగా వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అత్యవసర అవసరాల్లో ఉన్న ప్రజలు ధర ఎక్కువైనా కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా రిజిష్టేషన్ కార్యాలయాల పరిసర ప్రాంతాల్లో ఈ దందా బహిరంగంగానే సాగుతోంది. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వెండర్లే రాజులుగా వ్యవహరిస్తున్నారు. ఈ వ్యవహారం రోజురోజుకూ మరింత ముదురుతోంది.




2వ పేజీలో...

- భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి
- రోడ్డు ప్రమాదాల నియంత్రణ కొరకు నిత్యం వాహన తనిఖీలు
- నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజు

## తెప్పోత్సవం, ముక్కోటి మహోత్సవాలకు..

# భారీ బందోబస్తు

కొత్తగూడెం క్రైమ్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:

తెప్పోత్సవం,ముక్కోటి మహోత్సవాలకు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. జిల్లాలోని పోలీసు అధికారులతో మంగళవారం నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం

# సింగరేణికి భవిష్యత్తులో ఉజ్వల భవిష్యత్తు

(మొదటి పేజీ తరువాయి..)

విద్యుత్ ఉత్పత్తికే కాకుండా వ్యాపార అవసరాలకు కూడా మనం బొగ్గును సరఫరా చేస్తున్నామని బట్టి విక్రమార్క అన్నారు. బొగ్గు ఉత్పత్తి కంపెనీలు గతంలో ప్రభుత్వ పరంగానే ఉండేవని, కాలక్రమేణ వచ్చిన మార్పులతో ప్రైవేట్ సంస్థలకు కూడా కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. బొగ్గు మైన్స్ ఆక్షన్ లో ప్రైవేటు సంస్థలు కూడా పాల్గొంటున్నాయని, విదేశాల నుంచి కూడా బొగ్గు దిగుమతి చేసుకునే అవకాశం ఉన్నందున పెరిగిన పోటీలో సింగరేణి కాలరీస్ కూడా తట్టుకొని నిలబడాలని అన్నారు. నాణ్యమైన బొగ్గును మార్కెట్ ధరకు సరఫరా చేయాలని, పోటీని తట్టుకునేలా సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి నాణ్యత పెంచుకోవాలని డిప్యూటీ సీఎంసింగరేణియాజమాన్యానికి సూచించారు. సింగరేణి సంస్థకు మైనింగ్ లో ఉన్న ప్రావీణ్యం మరెవరికి ఉండదని, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా బొగ్గు తవ్వకాల్లకే పరిమితం కాకుండా సింగరేణి సంస్థ మరిన్ని రంగాలలో రాణించాలని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు. ప్రపంచీకరణలో వస్తున్న మార్పులను సింగరేణి కాలరీస్ సంస్థ అలవర్చుకోవాలని, రేర్ ఎర్త్ మినరల్స్, క్రిటికల్ మినరల్స్ మైనింగ్ వైపు దృష్టి సారించాలని అన్నారు.గ్లోబల్ స్థాయికి ఎదిగాలని, ప్రపంచ వ్యాప్తంగా సింగరేణి జెండా ఎగరాలని డిప్యూటీ సీఎం అన్నారు. సింగరేణి విస్తరణ ప్రపంచ వ్యాప్తంగా జరిగేందుకు చర్యలు చేపట్టామని, సింగరేణి సంస్థను లాభాల బాటలో నడిపించాల్సి న బాధ్యత మనందరి పై ఉందని అన్నారు. సింగరేణి పరిధిలో ఉన్న బొగ్గు బ్లాకులపై కేంద్ర ప్రభుత్వం ఆక్షన్ విధిస్తే బయట ఎవరి చేతిలోకి పోకుండా కట్టుదిట్టమైన ప్రణాళిక అమలు చేస్తున్నామని అన్నారు.గ్రీన్ ఎనర్జీ రంగంలో కూడా సింగరేణి అడుగు పెట్టిందని, ప్రయోగాత్మకంగా ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో పంపుడ్ స్టోరేజ్ ప్లాంట్ కూడా నిర్మిస్తామని, రాజస్థాన్ ప్రభుత్వంతో 1500 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు సింగరేణి ఎంఓయూ కుదుర్చుకోవడం జరిగిందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే తన దృష్టికి తీసుకుని వచ్చిన సమస్యలను పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. 137 వ సింగరేణి వేడుకలు కార్మికుల మధ్యజరుపుకోవటం చాలా సంతోషంగా ఉందని, ఖమ్మం జిల్లా ప్రజలకు క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు డిప్యూటీ సీఎం తెలిపారు. సత్తుపల్లి ప్రాంతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను సింగరేణి సంస్థ సిఎస్ఆర్ క్రింద చేపడుతుందని, నాణ్యమైన బొగ్గు అధిక దిగుబడినిచ్చే సత్తుపల్లి ప్రాంతం నుంచి వస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద అన్నారు. సింగరేణి ప్రభావిత ప్రాంతాలైన కిష్టారం, వెంగళరావు నగర్ , ఎన్టీఆర్ కాలనీ తీవ్ర కాలుష్యంతో ప్రజలు శ్వాస కోస ఇబ్బందులు పడుతున్నారని, ఇక్కడ ఇండ్లు కోల్పోయిన 40కుటుంబాలకు నూతన ఇల్లు నిర్మించామని, మరో 200 ఇండ్లు నిర్మించాల్సి ఉంటుందని అన్నారు. కిష్టారం గ్రామ ప్రజలకు ఆర్!!ఆర్ ప్యాకేజీ అందించి మరో చోటుకు తరలించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గెడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరావు, వైరా ఎమ్మెల్యే రామదాసు నాయక్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద విజయ్ కుమార్, డిసిసి అధ్యక్షులు ఎన్ నాగేశ్వరావు, విద్యుత్ శాఖ సీఎం డి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, ఖమ్మం సిపి సునీల్ దత్తు, ఖమ్మం డీఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్, సింగరేణి జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్, జేవిఆర్ ప్రాజెక్ట్ అధికారి ఎన్వీఆర్ ప్రహ్లాద్, ఏజీఎం సివిల్ సిహెచ్ రామకృష్ణ, సివిల్ఎస్సీ రవికుమార్, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కిష్టారం గ్రామ సర్పంచ్ నరుకుల్లా రాజేశ్వరి అప్పారావు, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్, గుర్తింపు కార్మిక సంఘం ప్రాతినిధ్య కార్మిక సంఘ నాయకులు అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్టాంపు పేపర్లతో ప్రైవేటు దోపిడీ

(మొదటి పేజీ తరువాయి..)

### వంద రూపాయల స్టాంప్‌కు రూ.200 వసూలు

ప్రభుత్వం వంద రూపాయల విలువగా నిర్ణయించిన స్టాంప్ పేపర్‌ను రూ.150 నుంచి రూ.200 వరకు విక్రయిస్తున్నట్లు బాధితులు చెబుతున్నారు. ఇదే పరిస్థితి యాభై, ఇరవై రూపాయల స్టాంపులకూ వర్తిస్తోంది. సాధారణ ప్రజలకు ఇది ఆర్థిక భారంగా మారింది. ముఖ్యంగా భూ రిజిస్ట్రేషన్లు, అఫిడవిట్లు, కోర్టు పనుల కోసం వచ్చే వారు ఈ దోపిడీకి గురవుతున్నారు. ధర గురించి ప్రశ్నిస్తే స్టాంపులు లేవని చెప్పడం సాధారణమైపోయింది. కొంతమంది వెండర్లు బహిరంగంగానే అధిక ధరలు డిమాండ్ చేస్తున్నారు. అధికారులకు ఫిర్యాదు చేస్తామంటే నిరక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారు. ఇలా ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని అక్రమంగా లాభాలు దండుకుంటున్నారు.

### కమిషన్ సరిపోదంటూ వెండర్ల వాదన

ప్రభుత్వం ఇస్తున్న కమిషన్ సరిపోవడం లేదనే కారణాన్ని చూపుతూ వెండర్లు అధిక ధరలకు స్టాంపులు విక్రయిస్తున్నారని సమాచారం. అధికారికంగా నిర్ణయించిన కమిషన్‌తో వ్యాపారం సాగడం కష్టమని వారు అంటున్నారు. అయితే ఈ కారణం చెప్పి ప్రజలపై భారం మోపడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కమిషన్ పెంపు కోసం ప్రభుత్వాన్ని కోరాల్సి న బదులు అక్రమ మార్గాలు ఎంచుకుంటున్నారు. దీనివల్ల ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం కూడా దెబ్బతింటోంది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా ఎలాంటి చర్యలు లేకపోవడంతో వెండర్ల ధైర్యం పెరుగుతోంది. ఈ పరిస్థితి కొనసాగితే స్టాంపుల దందా మరింత విస్తరించే ప్రమాదం ఉంది. అధికారుల మోనం ఈ అక్రమాలకు బలం చేకూరుస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

### కావాలని స్టాంపుల బ్లాక్

అధిక ధరలకు విక్రయించేందుకు కొన్నిసార్లు వెండర్లు కావాలనే స్టాంపులను బ్లాక్ చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అన్ని వెండర్లు కలిసి స్టాంపులు లేవని చెప్పడం అనుమానాలకు దారితీస్తోంది. దీంతో వినియోగదారులు అత్యవసర పరిస్థితుల్లో అధిక ధరలకు కొనాల్సి వస్తోంది. ముఖ్యంగా రిజిస్ట్రేషన్ గడువులు ఉన్నవారు ఇబ్బందులు పడుతున్నారు. స్టాంపులు లేవని చెప్పిన కొద్ది సేపటికే వెనుకదారి ద్వారా అధిక ధరకు విక్రయిస్తున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఈ వ్యవహారం బహిరంగ రహస్యంగానే మారింది. అయినా సంబంధిత శాఖ చర్యలు తీసుకోవడం లేదు. వినియోగదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

### రిజిస్టర్ నిబంధనలు గాలికొదిలేసిన వైనం

నిబంధనల ప్రకారం స్టాంపులు విక్రయించే సమయంలో కొనుగోలుదారుడి పేరు, చిరునామా, ఫోన్ నెంబర్‌ను రిజిస్టర్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలి. అయితే చాలా చోట్ల ఈ నిబంధనను పూర్తిగా విస్మరిస్తున్నారు. రిజిస్టర్లు నింపకుండానే స్టాంపులు విక్రయిస్తున్నారు. దీంతో అక్రమ విక్రయాలకు అడ్డుకట్ట పడడం లేదు. రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు ఈ వివరాలను తనిఖీ చేయాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నిరక్ష్యం వల్లే వెండర్ల అక్రమాలు కొనసాగుతున్నాయని విమర్శలు వస్తున్నాయి. ఒకవేళ సక్రమంగా తనిఖీలు జరిగితే ఈ దందాకు చెక్ పడే అవకాశం ఉంది. కానీ అధికారుల అలసత్వం ప్రజలకు శాపంగా మారింది.

### ఫిర్యాదులు పట్టించుకోని రిజిస్ట్రేషన్ శాఖ

స్టాంపులు అధిక ధరలకు విక్రయిస్తున్నారని పలుమార్లు ఫిర్యాదులు అందినా రిజిస్ట్రేషన్ శాఖ స్పందించకపోవడం గమనార్హం. బాధితులు నేరుగా, ఫోన్ ద్వారా, రాతపూర్వకంగా ఫిర్యాదులు చేసినా ఫలితం లేకుండా పోతోంది. అధికారులు తనిఖీలు చేసినట్లు కనిపించడంలేదు. చర్యలు లేకపోవడంతో వెండర్లు మరింత ధైర్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రజలు ప్రశ్నిస్తే అధికారులే పట్టించుకోరని వెండర్లు బహిరంగంగానే అంటున్న పరిస్థితి నెలకొంది. ఈ అక్రమాలపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. కఠిన చర్యలు తీసుకుంటేనే స్టాంపుల దోపిడీకి అడ్డుకట్ట పడుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. లేకపోతే ఈ అక్రమ వ్యాపారం మరింత పెరిగే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.




# తెప్పోత్సవం, ముక్కోటి మహోత్సవాలకు భారీ బందోబస్తు...

(మొదటి పేజీ తరువాయి..)

జరిగింది. పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాలు నందు అధికారులతో సమావేశమయ్యారు. ముందుగా పంచాయితీ ఎన్నికలలో మరియు వర్టికల్స్ వారీగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు,సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ నివారణా చర్యలను చేపట్టాలని సూచించారు. సంవత్సరం చివరలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా నిత్యం వాహన తనిఖీలు చేపడుతూ, మద్యం సేవించి వాహనాలను నడిపే వారిపై స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్కరూ భాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. అనంతరం అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి భాదితులకు న్యాయం చేకూర్చాలని తెలిపారు. పోక్సో కేసులలోని నిందితులకు త్వరతగతిన శిక్ష పడే విధంగా కృషిచేయాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణా, మట్కా, క్రికెట్ బెట్టింగులు, కోడిపందాలు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చేసి నేరాల నియంత్రణకు పాటుపడాలని అన్నారు. ఈ నెల 29,30 తారీఖులలో భద్రాచలంలో జరగనున్న తెప్పోత్సవం, ముక్కోటి ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు బందోబస్తీ ప్రణాళికను రూపొందించాలని సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఇతర శాఖల సమన్వయంతో పకడ్బందీ బందోబస్తును ఏర్పాటు చేసుకోవాలన్నారు. వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా పార్కింగ్ స్థలాల ఏర్పాటు, రూట్ మ్యాప్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో నిత్యం రోడ్లపై సంచరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఉండాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. షీ టీమ్స్, భరోసా కేంద్రాల ఆవశ్యకత గురించి అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేసి భాధిత మహిళలకు అండగా ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామీ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, ఐటీ సెల్ సీఐ రాము, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నరసింహస్వామి అవతారంలో అభయమిచ్చిన భద్రాద్రి రామయ్య

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీస్వామి వారు శ్రీమహావిష్ణువు దశావతారాలల్లోని నాలుగవ అవతారమైన నరసింహావతారంలో మంగళవారం భక్తులకు దర్శనమిచ్చి అభయమిచ్చారు. మొదటగా అర్చకస్వాములు ఉత్సవమూర్తిని అలంకరించి ప్రత్యేక పల్లకీలో బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారిని ఊరేగింపుగా దేవస్థాన దక్షిణ ద్వారం గుండా మెట్ల నుంచి బయటకు తీసుకుని వచ్చి దేవస్థాన పురవీధులలో మేళతాళాలు, వేదమంత్రాల నడుమ ఊరేగించారు. ఊరేగింపుగా బయలుదేరిన శ్రీస్వామి వారికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి కే. దామోదర్ రావు కొబ్బరికాయతో దిష్టితీశారు. అదేవిధంగా ఊరేగింపులో భక్తజనం శ్రీస్వామి వారికి హారతులు పట్టి, పుష్పఫలాలు నివేదించి కొబ్బరికాయలు కొట్టి నీరాజనం పలికారు. రామయ్య తిరిగే రోడ్లన్ని కలాపు చల్లి రంగురంగుల ముగ్గులను వేశారు. భక్తులు బాణాసంచాలు కాల్చి ఘనస్వాగతం పలికారు. స్వామి వారి ముందు మహిళా బృందం చేసిన కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఊరేగింపు అనంతరం శ్రీస్వామి వారిని మిథిలాస్టేడియంలో భక్తుల దర్శనార్థం ఆశీనులను చేశారు. అర్చకస్వాములు స్వామి వారికి నైవేద్యంసమర్పించిన అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భక్తులకు నరసింహావతారం విశిష్టతనువివరించారు. తన ప్రియభక్తుడైన ప్రహ్లాదుని అనేక బాధలకు గురిచేస్తున్న హిరణ్యకశిపుడు అనే రాక్షసుని సంహరించడానికై నారాయణుడు నరసింహావతారాన్ని ధరించాడు. ఈ... అవతారం నడివి స్వల్పకాలికమైన భగవానుని సర్వవ్యాపకతను తెలియజేస్తుంది. భూతగ్రహ బాధలు, కుజగ్రహ బాధలుఉన్నవారు. ఈ అవతారాన్ని పూజించడం వలన వాటి నుంచి విముక్తి పొందుతారని వెల్లడించారు. అనంతరం సాయంత్రం వేళ స్వామి వారికి తిరువీధి సేవా కార్యక్రమాన్ని నిర్వహించి దేవస్థాన ప్రాంగణానికి తీసుకుని వెళ్ళారు.

### నేడు వామనావతారంలో స్వామి వారి దర్శనం

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారు శనివారం శ్రీమహావిష్ణువు అవతారాలలో ఐదవ అవతారమైన వామనవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. దేవతల సర్వసంపదలను తన స్వాధీనం చేసుకున్న రాక్షణ రాజైన బలిచక్రవర్తి దగ్గరికి శ్రీహరి వామనరూపంలో వెళ్ళి మూడు అడుగులు దానంగా స్వీకరించి, ఒక అడుగుతో భూమిని, రెండవ అడుగుతో దశ మహాత్స ఆకాశాన్ని, మూడవ అడుగుతో త్రివిక్రముడై అవతారాన్ని బలితలపై మోపాడు. ఈ దర్శించడం వలన గురుగ్రహ బాధలు తొలగుతాయని వేదపండితుల ఉవాచ.

## స్పాట్ బిల్డర్స్ కాంట్రాక్ట్ ఉద్యోగుల పరిస్థితి దయనీయం

### మంత్రికి సిఐటియు సంఘం వినతి

*తల్లాడ, డిసెంబర్ 23, ప్రభాతవార్త*

విద్యుత్ శాఖలో స్పాట్ బిల్డర్స్ కాంట్రాక్ట్ ఉద్యోగుల పరిస్థితి దయనీయంగా ఉందని, 20 సంవత్సరాల నుండి చాలీ చాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సీఐటియు యూనియన్ సత్తుపల్లి డివిజన్ మీటర్ రీడర్ కార్మికులు మంగళవారం విద్యుత్ శాఖా మంత్రి భట్టి విక్రమార్కకు, సీఎండి వరుణ్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. 20 ఏళ్ళుగా సంస్థను నమ్ముకుని పనిచేస్తున్న కుటుంబం సంస్థ ఇచ్చే వేతనాలతో గడిచే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. తాము సంస్థను నమ్ముకుని పనిచేస్తుండగా జిల్లాకు చెందిన విద్యుత్ శాఖా మంత్రి విక్రమార్క తమ జీవితాల్లో వెలుగులు నింపాలని వినతిపత్రంలో కోరారు.

## దీర్ఘకాలిక వ్యాధులకు హోమియో వైద్యం ఎంతో ఉపయోగం

### సర్పంచ్ అజ్మీర బుల్లి విజయవంతమైన ఉచిత హోమియో వైద్య శిబిరం

*కామేపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త:*

దీర్ఘకాలిక వ్యాధులతో అవస్థలు పడుతు న్న పేద రోగులకు హోమియో వైద్యం ఎంతగానో ఉపయోగమని సర్పంచ్ అ జ్మీర బుల్లి అన్నారు. రోగులు, ప్రజలు హోమి యో వైద్య సేవలను సద్వినియోగం చేసు కోవాలని కోరారు. మంగళవారం కామేపల్లి గురు హరి హర క్షేత్ర ప్రాంగణంలో నిర్వ హించిన ఉచిత హోమియో వైద్య చికిత్స శిబిరం ను ఆమె ప్రారంభించారు. మాస్టర్ ఈకే ఆధ్యాత్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరం కు గ్రామం తో పాటు నలుమూలల నుండి రోగులు హాజ రైనారు. హోమియో వైద్యులు రాములు రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 20 మందికి పైగా శిబిరం నిర్వా హకులతో పాటు స్థానిక అవధూతేంద్ర భక్త మండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ, సభ్యులు మహంకాళి రామనరసయ్య, దమ్మాలపాటిశివాజీ, బండీ శ్రీనివాస్, తిరుప తిరావు, మోసం కృష్ణమూర్తి, అజ్మీర



## 56 వేల కుటుంబాలకు ఉచిత విద్యుత్‌ను అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రభుత్వం

### ప్రతిపక్ష పాత్ర పోషించలేని కేసీఆర్ మాపై విషం కక్కుతారా..?

### రెండు సంవత్సరాల్లో ఒక్కరోజైనా అసెంబ్లికి వచ్చి ప్రజా సమస్యలపై చర్చించారా...?

### కేసీఆర్‌పై డిప్యూటి సిఎం ఆగ్రహం

*తల్లాడ, డిసెంబర్ 23, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో 56 వేల కుటుంబాలకు ఉచిత విద్యుత్‌ను అందించే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పాత పినపాక గ్రామంలో రూ. 10.53 కోట్లతో నిర్మించే 33 / 11 కెవి. విద్యుత్ సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ రెండేళ్ళలో ఒక్క రోజు కూడా శాసనసభలో ప్రజల పక్షాన మాట్లాడకుండా ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న కేసీఆర్‌పై భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లికి రావాలంటే కేసీఆర్ భయపడుతున్నారని ప్రధాన ప్రతిపక్ష హోదాకు కూడా నీవు పనికిరాకుండా పోయావని ధ్వజమెత్తారు. పది మంది పక్కన ఉంటే తప్ప మాట్లాడే నువ్వు ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ఉండి మా తోలు తీస్తావా అని ధ్వజమెత్తారు. తాను పది సంవత్సరాల పాటు ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ఉండి ఏ రోజు కూడా అసెంబ్లికి రాకుండా లేనని, ప్రతి రోజు అసెంబ్లిలో ప్రజా సమస్యలపై నిలదీయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రతి నియోజకవర్గంలో 3500ల ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసి ఇప్పటి వరకు రూ. 22500 కోట్లను లబ్దిదారుల ఖాతాలో జమచేయడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠ పెరిగిందని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలు ఆత్మ గౌరవంగా జీవించడం కోసం ఇందిరమ్మ ఇళ్ళ పేరిట ఒక్కో లబ్దిదారుడికి రూ. 5 లక్షలు మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా ఇస్తే ఫామ్‌హౌజ్‌లో పడుకుని రాష్ట్ర ప్రభుత్వంపై విషం కక్కి ఫామ్‌హౌజ్‌కు వెళుతున్నారు తప్ప రెండేళ్ళ నుండి మీరేం చేస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధితో ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో 85 శాతం సర్పంచ్‌లుగా ప్రజలు ఎన్నుకున్నారని గుర్తు చేశారు. స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, మంత్రులు భట్టి, తుమ్మల, పొంగులేటి సహకారంతో సత్తుపల్లి నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, తహశీల్దార్ కరుణాకర్‌రెడ్డి, ఎంపిడిఓ ఏ. సురేష్‌బాబు, ఎస్సై వెంకట కృష్ణ, ట్రాన్స్‌కో ఎస్ఈ శ్రీనివాసా చారి, రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, జక్కంపూడి కిషోర్, కటికి కిరణ్, దుండేటి వీరారెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, కాపా అప్పయ్య, దగ్గుల రఘుపతిరెడ్డి, మర్సకట్ల బాబూరావు పాల్గొన్నారు.








## గోదావరిలో గుర్తించిన మృతదేహం.

### ములుగు జిల్లా వెంకటాపురంలో మిస్సింగ్ కేసు నమోదు.

*పినపాక, ప్రభాత వార్త, డిసెంబర్ 23.*

మండల పరిధిలోని టీ కొత్తగూడెం గ్రామపంచాయతీ గోదావరిలో మంగళవారం గుర్తు తెలియని శవం కొట్టుకొని వచ్చింది. గమనించిన స్థానికులు వెంటనే ఇ బయ్యారం పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టారు. మృతుడు ములుగు జిల్లా వెంకటాపురం గ్రామానికి చెందిన డిగ్రీ ఫస్ట్ ఇయర్ చదువుతున్న జయపాల్ గా గుర్తించారు. డిసెంబర్ 18 వ తేదీన వెంకటాపురం పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా మంగళవారం గోదావరిలో శవం కనుగొన్నరు. సంఘటన స్థానానికి చేరుకున్న వెంకటాపురం పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లుగా తెలిపారు.

## పంచాయితీ అభివృద్ధికి నూతన సభ్యులు కృషిచేయాలి

### - తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు

*తల్లాడ, డిసెంబర్ 23, ప్రభాతవార్త*

తల్లాడ మేజర్ పంచాయితీకి సర్పంచ్‌గా పెరిక నాగేశ్వరరావుతో పాటు వార్డు సభ్యులను తల్లాడకు చెందిన వ్యాపారి రెడ్డెం వెంకటరెడ్డి



సన్మానించారు. మంగళవారం రాత్రి ఆయన గృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సన్మానించి, పంచాయితీ అభివృద్ధికి నూతన సభ్యులు కృషిచేయాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో కోతుల బెడద నివారణకు తన వంతు సహకారం అందిస్తానని స్పష్టం చేశారు. ప్రధానంగా డ్రైన్ల సమస్య కూడా తీవ్రంగా ఉందని అవసరమైతే ప్రజల భాగస్వామ్యంతో విరాళాలు సేకరించైనా కోతుల నిర్మూలనకు పూర్తి సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్డెం వీరమోహనరెడ్డి, ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, దగ్గుల శ్రీనివాసరెడ్డి, దూపాటి భద్రరాజు, డి.వెంకట లాల్, రేగళ్ళ సత్యం, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఆటీషన్ ఉద్యోగులకు అప్‌గ్రేడ్ చేయాలి

*తల్లాడ, డిసెంబర్ 23, ప్రభాతవార్త*

స్టాండింగ్ ఆర్డర్‌లోనే చాప్టర్ 25 ప్రకారం నిరంతరంగా ఐదు సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసిన ఆటీషన్ ఉద్యోగులకు అప్‌గ్రేడ్ చేయాలని టీఎస్ ఈయుయు ఐఎన్‌టీయూసి (327) సంఘం నాయకులు విద్యుత్ శాఖా మంత్రి మల్లు భట్టి విక్రమార్కకు వినతిపత్రం సమర్పించారు. పినపాక విచ్చేసిన భట్టికు ఆ సంఘం నాయకులు టిఎస్ ట్రాన్స్‌కో ఏఈ జెన్కో ఎన్‌పిటిసిఎల్ మరియు ఎన్‌పిడిఎస్ సంస్థల చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ల వరకు వాటిని అమలు చేయకపోవడం విచారకరమని ఆటీషన్ ఉద్యోగులు ఎనిమిది సంవత్సరాలకు పైగా సేవలందిస్తున్నప్పటికీ ఇప్పటి వరకు పదోన్నతులు పొందకపోవడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్‌పిడిసిఎల్ పరిధిలో సుమారు 1600 మంది అన్ మ్యాప్‌డ్ డిస్ట్రిబ్యూషన్ కార్మికులు పనిచేస్తుండగా వారిలో 35 మంది కార్మికులు ఆసువులు బాసారని, ఆ సంఘం చీఫ్ అడ్వైజర్ ఎం. శ్రీనివాసులు, ఏ. రవికుమార్, వి. సీతారాం, గోపాలరావు, వెంకన్న, డిఎస్‌వి. ప్రసాద్, బి.శంకరరావు తదితరులు మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు.

# ఘనంగా సెయింట్ పాల్స్ 34వ సెమీ క్రిస్మస్, వార్షికోత్సవ సంబరాలు..!





**భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :**
భద్రాచలం స్థానిక సెయింట్ పాల్స్ పాఠశాల ఆవరణలో సోమవారం రాత్రి జరిగిన 34వ సెమీ క్రిస్మస్ మరియు వార్షికోత్సవ సంబరాలు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. ఉన్నత ఆశయమైన భద్రాచల గిరిజన ప్రాంతంలో విద్యాభివృద్ధి అనే లక్ష్యాన్ని సాధించే క్రమంలో 1992 సం:ము అలీనా ఎద్యుకేషనల్ సొసైటీ ద్వారా సెయింట్ పాల్స్ పాఠశాలను స్థాపించి ఇంగ్లీష్ మీడియం ద్వారా భద్రాచలం మరియు పరిసర ప్రాంతాలలో విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించుటకు పాఠశాల యాజమాన్యం డాక్టర్ కె.అబ్రహం ప్రిన్సిపల్, డాక్టర్ కె.రాధా మంజరి ప్రధానోపాధ్యాయులుగా గత 34 సంవత్సరాలుగా విద్యా అభివృద్ధికి తోడ్పడుతూ తమ విద్యార్థులు వివిధ రంగాల్లో ఉన్నత స్థాయిలో స్థిరపడేలా కృషి చేస్తున్నందుకు యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో కూడా ఎంతో ఉన్నత స్థాయికి పాఠశాల పేరు ప్రతిష్టలు సాధించాలని ఆకాంక్షి స్తూ క్రీస్తు పుట్టుక దాని ప్రాముఖ్యతను క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి గత విద్యా సంవత్సరంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తగిన ప్రతిభ పురస్కారాలు మెమెంటోల ద్వారా అందిస్తూ ఈ విద్యా సంవత్సరానికి 202526 బెస్ట్ అవుట్ గోయింగ్ స్టూడెంట్ అవార్డు మెమెంటోను శీరీ సోంద్ పాషా పదవ తరగతి (శ్రీ/ని షరీఫ్ పాషా మరియు గౌస్య) కి అందించి అభినందనలు తెలిపారు. విద్య విషయంలోనే కాకుండా సాంస్కృతిక కలల పట్ల కూడా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు అందించి ఆశీర్వదించారు. ఇంతటి అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహించడంలో విద్యార్థులకు ప్రోత్సహించిన తల్లితండ్రులకు సహకరించిన ఆధ్యాపక మరియు ఆధ్యాపకేతర బృందాలకు విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్లు ఎస్.రాజేష్ , డాక్టర్ కే.అలీనా శాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఏసుప్రభు జీవితం అందరికీ ఆదర్శం

### - సమత శ్రీనివాస్ కరస్పాండెంట్ క్రాంతి విద్యాలయం



**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :**
క్రాంతి విద్యాలయంలో ప్రీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిపారు. పాఠశాల కరస్పాండెంట్ సమత శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ... యేసుప్రభు చూపిన ప్రేమ, దయా,కరుణ ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. దైవచింతనతో ఇతరులకు చేయూతనివ్వడమే యేసుక్రీస్తు బోధనల పరమార్థం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ చిన్నారులు శాంటా క్లాస్, దేవదూతల వంటి వివిధ వేషధారణలో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ .హేమ శిల్ప అధ్యాపక,అధ్యాపకేతర బృందం తో పాటు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా అశోక్ విజయోత్సవ ర్యాలీ

### - బ్రహ్మరథం పట్టిన ప్రజలు





**భద్రాచలం టౌన్,ప్రభాతవార్త :**
ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో 14 వార్డు తరఫున పోటీ చేసి గెలుపొందిన ఇలమల అశోక్ కుమార్ విజయోత్సవ ర్యాలీ ఘనంగా జరిగింది. సోమవారం జరిగిన నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం అనంతరం తన వార్డుకు చేరుకున్న అశోక్ కు ప్రజలు ఘన స్వాగతం పలికారు. బొట్లు పెట్టి, దండలేసి, హారతులు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ.. ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరిని కి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని, కచ్చితంగా 14వ వార్డు ప్రజలకు రుణపడి ఉంటానని, ఎవరికి ఏ అవసరం వచ్చినా నా ఇంటి తలుపులు ఎప్పుడు తెరిచే ఉంటాయని, ముఖ్యంగా నా గెలుపుకు కీలకంగా కష్టపడిన నా స్నేహితుల కృషిని మర్చిపోలేనని తెలిపారు. విజయోత్సవ ర్యాలీలో బాణా సంచాలు, టపాకాయల పేలుడ్లు, దప్పు చప్పుళ్ళు ప్రజల్లో ఎంతో ఉత్సాహాన్ని నింపాయి.


## అయ్యప్ప ఆలయంలో అన్నదానం

**చర్ల,డిసెంబర్23,( ప్రభాతవార్త ):**
చర్ల మండల పరిధిలోని గుంపెనగూడెం గ్రామ సమీపంలోని తాలిపేరు ఒడ్డున ఉన్న అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప మాల దారులకు గ్రామస్తులకు శేశెట్టి సాంబశివరావు శారద దంపతులు వారి కుమారుడు రాజా స్వామి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ అన్నదాన కార్యక్రమంలో అధికసంఖ్య భక్తులు అయ్యప్పలు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు.

## గురుదేవ్ విద్యాలయంలో ఎస్ పి ఎల్ ఎన్నికలు విజయవంతం




**చర్ల ప్రభాతవార్త :** గురుదేవ్ విద్యాలయంలో ఎస్.పి.ఎల్ , హెడ్ బాయ్ మరియు హెడ్ గర్ల్ ఎన్నికలు ఘనంగా జరిగాయి. పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులు ప్రిసైడింగ్ ఆఫీసర్ గాను, పోలింగ్ ఆఫీసర్స్ గాను సమర్థవంతంగా తమ విధులను నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థిని ఎం. నిత్య నందిత కలెక్టర్ గా, పదవ తరగతి విద్యార్థి జి. దేశ్వంత్ స్టేట్ ఎలెక్షన్ కమిషనర్ గా పదవ తరగతి విద్యార్థి ఐ.జీవన్ డివిజనల్ ఎలెక్షన్ కమిషనర్ గా తమ విధులను చక్కగా నిర్వహించారు. ఐదవ తరగతి నుంచి పదవ తరగతి వరకు జరిగిన ఈ ఓటింగ్ కార్యక్రమం లో ఎస్ పి ఎల్ కు 348 ఓట్లు, హెడ్ బాయ్ కు 191 ఓట్లు, హెడ్ గర్ల్ కు 158 ఓట్లు ఉండగా 98 శాతం ఓటింగ్ విజయవంతంగా అమలు అయ్యింది. మధ్యాహ్నం నుండి కౌంటింగ్ కార్యక్రమం ప్రారంభం అయింది. ఎస్ పి ఎల్ గా 9 వ తరగతి విద్యార్థి ఎస్ . కె . మన్సూర్ , హెడ్ బాయ్ గా 9 వ తరగతి విద్యార్థి ఎన్ .రేవంత్ చౌదరి , హెడ్ గర్ల్ గా 9 వ తరగతి విద్యార్థిని పి . లాస్య గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు హెచ్ జి వి ప్రసాద్ గారు, అకడమిక్ కోఆర్డినేటర్స్ ఎం.వి సుబ్రహ్మణ్యం గారు, జి.శ్రీనివాస్ గారు అభినందించారు. ఎన్నికలలో పోటీ చేసిన విద్యార్థినీ విద్యార్థులను స్కూల్ అసోసియేషన్ గా నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఈ ఎన్నికల కార్యక్రమం లో తమ సహకారాన్ని అందిస్తూ పిల్లలకు మార్గ నిర్దేశం చేస్తూ ముందుకు నడిపించిన జి. శ్రీనివాస్, డి.జేమ్స్,కె.గోవింద్ లకు ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




## భద్రాచలం పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలి..!

### న- సర్పంచ్ పూణెం కృష్ణను అభినందించిన షేక్ అజీమ్

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :**



పుష్కరకాలం తర్వాత ఏర్పడ్డ పాలకమండలి రాజకీయాలకు అతీతంగా భద్రాచలం పట్టణాన్ని సమగ్ర అభివృద్ధి చేయాలని రోటరీ క్లబ్ ఎలెక్ట్ ప్రెసిడెంట్ షేక్ అజీమ్ కోరారు. మంగళవారం భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూణ్యం కృష్ణ దొరను షేక్ అజీమ్ బృందం సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా అజీమ్ మాట్లాడుతూ 20 మంది పాలక సభ్యులను కలుపుకొని భద్రాచలం అభివృద్ధికి సర్పంచి కృషి చేయాలని కోరారు. గతంలో వార్డ్ నెంబర్ గా పనిచేసిన అనుభవం ఉన్న పుణ్యం కృష్ణ సర్పంచిగా గెలవటం ఈ ప్రాంతానికి ఎంతో ఉపయోగకరమని అజీమ్ అభిప్రాయపడ్డారు. పట్టణంలోని 20 వార్డులు పరిధిలో పారిశుధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నాయని నివాస ప్రాంతాలలో యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు చేపట్టి దోమల నుండి ప్రజలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో విష్ణు మెడికల్ షాప్ అధినేత,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు పెండింగ్ లో ఉన్న నిధులు విడుదల చేయాలి

**దుమ్ముగూడెం .ప్రభాతవార్త :** ఆశా వర్కర్లకు పెండింగ్ లో ఉన్న పల్స్



పోలియో లెప్రసి సర్వే నిధులను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి గిరగాని పద్మ డిమాండ్ చేశారు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల పి హెచ్ సి ముందు ఆశా వర్కర్లు మంగళవారం ధర్నా నిర్వహించారు ఈ ధర్నాను ఉద్దేశించి పద్మ మాట్లాడుతూ ఆశా వర్కర్లతో ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించుకుంటుందని సర్వేల పేరుతో పనులు చేయించుకుని వారికి బిల్లులు చెల్లించడంలో నిరక్ష్యంల్ల వహిస్తుందని ఆమె దుయ్యబట్టారు ఆశా వర్కర్లకు 2023 24 లెప్రసీ సర్వే నిధులు పల్స్ పోలియో నిధులు ఈ సంవత్సరం డిసెంబర్ నెలలో ప్రారంభమైన లెప్రసీ సర్వే నిధులను ఆశా వర్కర్లకు మంజూరు చేసి వెంటనే చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు లేని పక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన బాట పడతామని హెచ్చరించారు అనంతరం పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు ఈ కార్యక్రమంలో ఆశ జిల్లా కమిటీ సభ్యులు నర్సు ఆశా వర్కర్లు చిన్నక్క జానకి నర్సు అన్నపూర్ణమ్మ చెల్లమ్మ అమ్మాజీ లక్ష్మీ స్వరూప ఆశా వర్కర్లు పాల్గొన్నారు



# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- వ్యక్తిగత గోప్యత చాలా అవసరం**

**- సైబర్ క్రైమ్ ఏసిపి సిహెచ్.ఆర్.వి ఫణీందర్**



**ఖమ్మం టౌన్ ప్రభాతవార్త, డిసెంబర్ 23 :**

దేశంలో సైబర్ క్రైమ్‌లు రోజు రోజుకూ విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలంతా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతో ఉందని సైబర్ క్రైమ్ ఏసిపి సిహెచ్.ఆర్.వి ఫణీందర్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో టీయూడబ్ల్యూజే (ఐజేయు) ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన పాల్గొని సైబర్ నేరాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటర్నెట్, కంప్యూటర్లు, మొబైల్ ఫోన్ల ద్వారానే ఎక్కువగా సైబర్ నేరాలు జరుగుతున్నాయని తెలిపారు. ఆన్‌లైన్ లావాదేవీలు, సోషల్ మీడియా వినియోగం పెరిగిన నేపథ్యంలో నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతులతో ప్రజలను మోసగిస్తున్నారని అన్నారు. ఆన్లైన్లో కష్టపడకుండా డబ్బులు రావాలి, తక్కువ టైంలో ధనవంతులం కావాలి అని ఆశపడేవారు సైబర్ క్రైమ్ కు గురవుతారన్నారు. శ్రమలేని డబ్బు సంపాదన ఫ్రాడేనన్నారు. ఆన్లైన్లో అప్లికేషన్ ఫిల్ చేయడం, తెలియని మ్యాట్రిమోనీకి ఫోటోలుతో సహా పూర్తి వివరాలు ఇవ్వడం ద్వారా కూడా సైబర్ క్రైమ్ జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. గతంలో ఆధార్ కార్డుతో తీసుకున్న నీ సిమ్ కార్డు పై వేరేవాళ్లు వాడి నేరం చేశారని ఆకేసు మీ మీద పడిందని భయపెట్టి ఒంటరిగా మాట్లాడాలని, డబ్బులు ఇస్తే క్రైమ్ జరగకుండా చూస్తానని చేసేవి సైబర్ క్రైమ్ లే అన్నారు. ఇలా చదువుకున్న వారు, ఉద్యోగులు, వ్యాపారులు కూడా సైబర్ మోసాలకు గురవుతున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. ఫేక్ లింకులు, ఫిషింగ్ మెసేజ్‌లు, లాటరీలు, ఉద్యోగాలు, బహుమతుల పేరిట ఆశ చూపిస్తూ నేరగాళ్లు వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలను దొంగిలిస్తున్నారని ఏసిపి వివరించారు. అనుమానాస్పద లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయవద్దని, తెలియని యాప్లను డౌన్‌లోడ్ చేయకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ముఖ్యంగా ఓటిపి, పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ అకౌంట్ వివరాలు ఎవరికీ చెప్పకూడదని, తాము బ్యాంక్, పోలీస్ ల ప్రభుత్వ అధికారులమని చెప్పి ఫోన్ చేసే వ్యక్తులను నమ్మవద్దని హెచ్చరించారు. వ్యక్తిగత గోప్యతను కాపాడుకోవడమే సైబర్ నేరాల నుంచి రక్షణ పొందడానికి ప్రధాన ఆయుధమని తెలిపారు. సైబర్ నేరానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, అలాగే సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా కూడా ఫిర్యాదు చేసే అవకాశం ఉందని వివరించారు. ఫిర్యాదు చేయడంలో ఆలస్యం జరిగితే డబ్బు లేదా డేటాను తిరిగి పొందడం కష్టమవుతుందని చెప్పారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు పోలీస్ శాఖ తరఫున పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, మీడియా కూడా ఈ విషయంలో కీలక పాత్ర పోషించాలని ఏసిపి కోరారు. సైబర్ నేరాలపై సరైన సమాచారాన్ని ప్రజలకు చేరవేయడం ద్వారా అనేక మోసాలను నివారించవచ్చని అన్నారు. రాష్ట్రంలో ప్రతి పోలీస్ స్టేషన్ లో సైబర్ వ్యక్తులను ఏర్పాటు చేశామని, 7 లక్షల లోపు సైబర్ క్రైమ్ అయితే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని, ఏడు లక్షలు దాటి సైబర్ క్రైమ్ జరిగితే సైబర్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఫేక్ కాల్స్ వస్తే భయపడకుండా, అనవసర కాల్స్ కి స్పందించకుండా ఒక్క నిమిషం ఆగి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నామా పురుషోత్తం అధ్యక్షత న జరిగిన ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూ జె (ఐజేయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.రాం నారాయణ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపా రావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకట్రావ్, ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి మహేందర్, కళ్యాణ్, తాళ్లూరి మురళి, ఏలూరివేణు, పి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రీడల్లో మెరిసిన శ్రీ చైతన్య విద్యార్థులు

**ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 23, ప్రభాతవార్త:**

పొన్నేకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక విద్య విభాగం ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ క్రీడా పోటీలలో శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ఈ పోటీల్లోవాలీబాల్‌లో ద్వితీయ స్థానం, కబడ్డీలో తృతీయ స్థానం, 400 మీటర్ల పరుగులో ద్వితీయ స్థానం, లాంగ్ జంప్‌లో తృతీయ స్థానం సాధించి కళాశాలకే గర్వకారణమయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. సాయి గీతిక విజేతల వివరాలను వెల్లడిస్తూ, విద్యార్థుల అంకితభావం, క్రమశిక్షణ వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులు త్వరలో జరగనున్న రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో




జిల్లా తరఫున పాల్గొననున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, డీన్ డాక్టర్ వి సుదర్శన్, టి పి ఓ డాక్టర్ రాజేష్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, డిప్లమా ఇన్చార్జి కృష్ణ ప్రసాద్, డాక్టర్ జ్యోతి డాక్టర్ చార్యులు సురేష్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె లక్ష్మి మనారాయణ వ్యాయామ ఉపాధ్యాయులు హరీష్, నవ్య విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పోలోసాఫ్ట్ టెక్ కు ఎంపికైన 30 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థులు

**ఖమ్మం డిసెంబర్ 23, ప్రభాతవార్త:**

ప్రముఖ టెలికామ్, ఐ.టి., ఐ.టి.ఈ.యస్., రంగ సంస్థ పోలో సాఫ్ట్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకు తమ కళాశాలకు చెందిన 30 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. మంగళవారం నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కృత్రిమ మేధస్సు ప్రపంచ గతిని శాసించే స్థాయిలో ఉందని, ఐ.టి. రంగ నిపుణులకు మంచి ఆదరణ ఉందని అభిప్రాయ పడ్డారు. ఎంపికైన విద్యార్థులు నిరంతరం నైపుణ్యాభివృద్ధి చెందాలని సూచించారు. జియో స్పెషియల్ ఇన్ఫర్మేషన్ సిస్టం (జి.ఐ.యస్), టెలికామ్ రంగం కేంద్రంగా నిర్వహించబడుతున్న పోలో సాఫ్ట్ టెక్ కు ఏటి టి, టెలినార్, నాస్ కామ్ వంటి ప్రముఖ కంపెనీలు క్లయింట్స్ గా కలిగి ఉందని, అటువంటి కంపెనీలో తమ విద్యార్థులు ఎంపిక అవ్వడం తమకు గర్వకారణమని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. జి.ఐ.యస్. ఇంజనీర్, టెలికామ్ ఇంజనీర్ ఉద్యోగాలకు గాను నిర్వహించిన వివిధ దశల ఎంపికలలో 178 మంది పాల్గొనగా చివరిగా 30



మంది ఎంపికైనట్లు తెలియజేశారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు శిక్షణ అనంతరం 2.2 లక్షల వార్షిక ఆధాయంగా లభిస్తుందని తెలిపారు. ఖమ్మం జిల్లాలో కేవలం తమ కళాశాల విద్యార్థులను మాత్రమే ఎంపిక చేయడం అటానమస్ గా తమకు తగిన గుర్తింపును తెచ్చినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపికలు నిర్వహించిన పోలో సాఫ్ట్ టెక్ హెచ్. ఆర్. రాజేష్, ప్రాజెక్ట్ మేనేజర్ గంగాధర్ తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎ.వి.వి. శివ ప్రసాద్, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చర్చిలకు ప్రభుత్వ సహాయం అందజేత..

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్చిలకు ఆర్థిక సహాయాన్ని అందించేందుకు నిధులను మంజూరు చేసింది ఈ సందర్భంగా మంగళవారం దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయం వద్ద చర్చి పాస్టర్లకు తాసిల్దార్ మామిడి అశోక్ కుమార్ 37వేల రూపాయల నగదును అందించారు క్రిస్టమస్ పర్వదినం రోజున క్రిస్టియన్ సోదరుల సహపంక్తి భోజనాల నిమిత్తం ఈ ఈ నిధులను మండలానికి 37 వేల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసింది మంజూరు చేసిన నిధులను దుమ్ముగూడెం తాసిల్దార్ కార్యాలయంలో పాస్టర్లకు అందించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ భరణిబాబు పలువురు చర్చి పాస్టర్లు రెవెన్యూ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై విద్యార్థులకు అవగాహన

**దుమ్ముగూడెం .ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండలంలోని



మంగువాయి బాడువా గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మంగళవారం చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు దుమ్ముగూడెం మండల పారా లీగల్ వాలంటీర్లు పిలక వెంకట రమణారెడ్డి జి రమేష్ లు విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ హైదరాబాద్ స్కీం లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ సేవాధికారి భద్రాచలం మండల న్యాయ సేవాధికారి సంయుక్త ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పారా వాలంటీర్లు విద్యార్థులతో మాట్లాడుతూ బాల్య వివాహాల నియంత్రణ చట్టం పై అవగాహన రోడ్డు నియంత్రణ ఎన్విరాన్మెంటల్ మెడియేషన్ ఫర్ ది నేషన్ 2.0 క్యాంపెయిన్ 90 రోజులు స్పృహ ఆశా స్కీమ్ వంటి తదితర చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## మేకలు గొర్రెలకు డీ వార్మింగ్ మందులు తప్పనిసరిగా వేయించాలి

**- మద్దుకూరు గ్రామ సర్పంచ్ కొడెం కృష్ణవేణి**

**- గ్రామంలో మేకలు గొర్రెలకు డివార్మింగ్ మందులు వేసిన సర్పంచ్**

**చండ్రుగొండ ప్రభాతవార్త:** మేకలకు గొర్రెలకు తప్పనిసరిగా డీ వార్మింగ్



మందులు వేయించాలని మద్దుకూరు గ్రామపంచాయతీ సర్పంచ్ కొడెం కృష్ణవేణి అన్నారు. మంగళవారం మద్దుకూరు సబ్ సెంటర్ నందు మండల పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి సంతోష్ ఆధ్వర్యంలో డి వార్మింగ్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప సర్పంచ్ పాల్గొని మేకలు, గొర్రెలకు, డివార్మింగ్ మందులు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మేకలు, గొర్రెలలో పురుగుల నివారణ (డీవార్మింగ్) అనేది వాటి ఆరోగ్యం, పెరుగుదల, పాల ఉత్పత్తికి చాలా ముఖ్యం, అన్నారు. ఎందుకంటే డి వార్మింగ్ కు గ్గురయ్యే జీవాల్లో పెరుగుదల, బరువు తగ్గడం, విరేచనాలు, పోషక లోపాలు, బలహీనతకు కారణమవుతాయి, పురుగుల వల్ల జంతువుల రోగనిరోధక శక్తి తగ్గి, ఇతర వ్యాధులకు గురయ్యే అవకాశం ఉంటుందన్నారు. పేగుల్లోని పురుగులు పోషకాలను పీల్చుకోవడం వల్ల సరైన పెరుగుదల ఉండదన్నారు. మేకల్లో పాల ఉత్పత్తి, గొర్రెల్లో ఉన్ని నాణ్యత తగ్గుతుందని. పేలవమైన ఎదుగుదల, తక్కువ పాల ఉత్పత్తి వల్ల వ్యాపారానికి నష్టాలు వస్తాయన్నారు. వీటిని నివారించడానికి సరైన సమయంలో, వెటర్నరీ డాక్టర్ సలహాతో డీవార్మర్ మందులు వాడాలి, అలాగే పరిశుభ్రమైన మేత, నీటిని అందించడం చాలా ముఖ్యం అన్నారు.

## అడవికి నిప్పు పర్యావరణానికి ముప్పు..

**- కొత్తగూడెం ఎఫ్‌డిఓ కోటేశ్వరరావు**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 23:**

అడవికి నిప్పుబడి మంటలు వ్యాప్తి చెందితే పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని కొత్తగూడెం ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ కోటేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని వినోబానగర్ గ్రామంలో అటవీశాఖ ఆధ్వర్యంలో "అటవీ మంటల నివారణ, వన్యప్రాణుల సంరక్షణ" అనే అంశంపై మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. అడవులను సంరక్షి ంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉందన్నారు. అడవుల్లో విస్తరించి ఉన్న పచ్చని చెట్లు వాతావరణ సమతుల్యానికి దోహదపడతాయని తెలిపారు. పచ్చని చెట్లు ప్రాణవాయువును అందిస్తాయని, వాటిని బతికించుకోవాల్సిన అవసరం కూడా మనదేనని అన్నారు. ఎండాకాలంలో అటవీ ప్రాంతంలో నిప్పుపడితే అడవిలోని చెట్లన్నీ కాలిపోతాయని, దీనివలన పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. అడవికి మంటలు అంటుకోవడం వలన



వన్యప్రాణులు కూడా వేడికి తట్టుకోలేక అల్లాడిపోతాయని, వాటిని సంరక్షించుకోవాల్సిన అవసరం మనకు ఎంతైనా ఉందని అన్నారు. అడవుల ప్రాధాన్యతను తెలుసుకొని అడవికి నిప్పు అంటుకునే చర్యలకు ఎవరూ పాల్పడకూడదని, అటవీశాఖకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ గంగావత్ నవీన్, ఉప సర్పంచ్ పెరుమాళ్ళ వెంకటేశ్వర్లు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ప్రసాదరావు, సెక్షన్ ఆఫీసర్లు మల్లయ్య, నాసూర్ బీ, బీట్ ఆఫీసర్లు రేఖ, వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి తదితరులు, చరణ్, నరసింహారావు, శ్రీలత, శ్రావణ్, పాల్గొన్నారు.




## ఏరియాలో ఘనంగా సింగరేణి దినోత్సవ వేడుకలు

**- పాల్గొన్న ఏరియా జీఎం షాలేం రాజు**

**రుద్రంపూర్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:**



సింగరేణి కొత్తగూడెం ఏరియా లో సింగరేణి దినోత్సవ వేడుకలు మంగళవారం కొత్తగూడెం ఏరియా 3 ఇంక్లైన్ లో ఉన్న జి.ఎం కార్యాలయం లో నిర్వహించిన సింగరేణి దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు సింగరేణి పతాక ఆవిష్కరణ చేశారు. ముందుగా జీఎం జ్యోతి ప్రజ్వలన, కేక్ కట్ చేసి ఉద్యోగులందరికీ సింగరేణి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... సింగరేణి దినోత్సవ వేడుకలను జరుపుకోవడం ఎంతో ఆనందదాయకంగా ఉన్నదని, సింగరేణి సంస్థ నూతన టెక్నాలజీ తో ముందుకు కొనసాగుతూ, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను, సాధించడం జరుగుతుందన్నారు. ఇందుకు సహకరిస్తున్న అధికారులను, కార్మికులను, యూనియన్ నాయకులను, కాంట్రాక్ట్ కార్మికులను వారు అభినందించారు. 136 ఏళ్ల సింగరేణి చరిత్రలో ఎన్నో మైలురాళ్ళు సాధించడం జరిగింది. అదే విధంగా ఎన్నో సవాళ్ళను ఎదుర్కొని ఈ రోజు మన రాష్ట్రములో అతిపెద్ద ప్రభుత్వరంగ సంస్థగా, అంతే కాకుండా ఇతర ప్రభుత్వరంగ సంస్థలకు మార్గదర్శకంగా ఉండడం చాలా సంతోషకరం అని అన్నారు. ఈ సంస్థలో పని చేస్తున్న మనమందరము ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. కనుక సింగరేణి ఆవిర్భావ దినోత్సవం ఎంతో వైభవంగా జరుపుకోవడం మన కర్తవ్యగా గుర్తించాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరములో కొత్తగూడెం ఏరియా కు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణ తో సాధించడంలో భాగస్తులైన ఉద్యోగులను, సూపర్వైజర్లను, యూనియన్లను మరియు అధికారులను అభినందించినారు. ఇదే స్ఫూర్తి ని కొనసాగిస్తూ ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన మూడు నెలలు కూడా నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని ఉద్బోధించినారు. అనంతరం ఈ ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తి లక్ష్యాలను సాధనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు, అధికారులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమములో కొత్తగూడెం కొత్తగూడెం ఏరియా సేవా ప్రెసిడెంట్ జి మధురవాణి, కొత్తగూడెం ఏరియా ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ , సి.ఎం.ఓ.ఏ. కొత్తగూడెం ఏరియా ప్రెసిడెంట్ ఎం.వి. నరసింహారావు, ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, ఇంచార్జ్ ఎస్ఓటు జిఎం ఎం. వెంకటేశ్వర్లు, ఎ.జి.ఎం. (పర్సనల్) జి. వి. మోహన్ రావు, ఏజెంట్ పద్మావతి ఖని రామ్ భరోస్ మహతో, సేవ సెక్రటరీ వై అనిత, అన్ని విభాగాల అధిపతులు, అధికారులు, సూపర్వైజర్లు, ఉద్యోగులు, ఇతర సేవా సభ్యులు, జిఎం.కార్యాలయ ఉద్యోగులుపాల్గొన్నారు.




## కేవీకేలో కిసాన్ సమ్మాన్ దివస్, కిసాన్ మేళ

**కొత్తగూడెం, డిసెంబర్ 23 ప్రభాతవార్త:**



కృషి విజ్ఞాన కేంద్రం భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో కిసాన్ సమ్మాన్ దివస్, కిసాన్ మేళ నిర్వహించారు. ముందుగా అభ్యుదయ రైతులు వ్యవసాయ పరికరాల స్టాల్ ను సహాయ విస్తరణ సంచాలకులు డాక్టర్ చంద్రశేఖర్ చేతుల మీదుగా ప్రారంభించి సందర్శించటం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధిగా దుశ్చర్ల సత్యనారాయణ పాల్గొని రైతులను ఉద్దేశించి రైతులు వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చుకోవాలని, అలాగే అడవులను కాపాడుకుంటూ పర్యావరణాన్ని పరిరక్షి ంచుకోవాలని పిలుపును ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న సహాయ విస్తరణ సంచాలకులు చంద్రశేఖర్ రైతులను పిలుపునిస్తూ కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని, అలాగే




జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అభివృద్ధి చేసిన వంగడాలను రైతులు పండించుకోవాలని తెలుపుతూ కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న సేవలను కొనియాడారు. డిడియం సుజీత్ కుమార్, డి డి యం నాబార్డ్ ఖమ్మం , నాబార్డ్ ద్వారా అందిస్తున్న పథకాల గురించి క్లుప్తంగా వివరించారు. కృషి విజ్ఞాన కేంద్రం, ప్రోగ్రాము కోఆర్డినేటర్ డా టి. భరత్ మాట్లాడుతూ రైతులు చేస్తున్న కృషిని గుర్తించి వారిని సన్మానం చెయ్యాలని వారికీ తోడ్పాటు అందించాలని ఉద్దేశంతో ఈ రోజున భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న 40 మంది అభ్యుదయ రైతులను మొమెంటో, ప్రసంశ పత్రం, శాలువాతో సత్కరించటం జరిగిందని తెలిపారు. తాతరావు గారు సహాయ వ్యవసాయ సంచాలకులు మణుగూరు రైతులు కొత్త కొత్త పద్దతులు పాటిస్తూ వారి ఆదాయాన్ని పెంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ శరత్, బి. శివ, జిల్లాలోని అధికారులు, రైతులు పాల్గొని విజయవంతం చేసారు.

## గ్రామీణ చేతివృత్తులకు ప్రోత్సాహం

**- నిరామయ ఉత్పాదన కేంద్రం ప్రారంభం**

**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:**

గ్రామీణ వనమూలికల తోటి తయారు చేసిన ఉత్పత్తులను వినియోగించుకోవటం ద్వారా ఆరోగ్యప్రదమైన జీవన ప్రయాణం సాగించికోవచ్చుననే సదుద్దేశ్యంతో ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ కృషి చేస్తున్నది. ప్రోత్సాహం గా హైదరాబాద్ లో నిరామయ ఉత్పాదన కేంద్ర ప్రారంభం జరిగింది. ఈ కేంద్రాన్ని రుక్మిణి పేపర్ బ్యాగ్ స్టోర్ (ఖాదీ బోర్డు బిల్డింగ్)లో ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు వివరించారు. ఈ ఉత్పత్తులను వాడుకోవడం ద్వారా గ్రామీణ చేతి వృత్తుల వారికి ఉపాధి కల్పించడంతోపాటు, చక్కని ఆరోగ్య జీవన విధానాన్ని కొనసాగించుకోవచ్చునని ప్రముఖ వక్త, సిద్ధాంత కర్త, జాతీయవాది వీ. బాగయ్య తెలిపారు. ఈ ప్రారంభోత్సవానికి కొత్తగూడెంకు చెందిన ప్రముఖ



అంతర్జాతీయ గుండె వ్యాధుల నిపుణులు, డాక్టర్ వి.సూర్యప్రకాశరావు ( కేర్ గ్రూప్ హాస్పిటల్స్ ) , విద్యావేత్త నారాయణమ్మ కాలేజ్ పి. సుబ్బారెడి, సినీ ప్రముఖులు బెల్లంకొండ నాగలక్ష్మి తదితరులు, ఏ. దయాకర్ రావు , గ్రామీణ వికాస్ ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు,పి.వి. రావు , వి.ఎస్.ఆర్. మూర్తి, పట్టణ ప్రముఖులు పారిశ్రామిక అధిపతులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

**- జిల్లా అధికారి ఇంతియాజ్ ఖాన్..**

**- పాల్గొన్న ముకమామిడి, సీతారాంపురం సర్పంచులు..**

**- 40 చెరువుల్లో 3.50 లక్షల చేప పిల్లల విడుదల**

**ములకలపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త :**

ములకలపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో మత్స్య శాఖ ఆధ్వర్యంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం మంగళవారం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముకమామిడి సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి తదితరులు, సీతారాంపురం సర్పంచ్ కుంజా రవి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మత్స్య సంపద సొసైటీ రైతులకు చేప పిల్లలను పంపిణీ చేశారు. అనంతరం జిల్లా మత్స్య శాఖాధికారి ఎండి ఇంతియాజ్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం కోసం పెద్దపీట వేస్తోందని తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న 40 చెరువులను గుర్తించి, వాటిలో విడుదల చేసేందుకు 3



లక్షల 50 వేల చేప పిల్లలను పంపిణీ చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ అవకాశాన్ని మత్స్యకారులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆయన కోరారు.మత్స్యశాఖ జిల్లా చైర్మన్ జోగ బుచ్చయ్య మాట్లాడుతూ.. నీలి విప్లవంలో భాగంగా ప్రతి చెరువులోనూ చేప పిల్లలను వదులుతున్నామని, దీని ద్వారా స్థానిక మత్స్యకారులకు ఉపాధి మెరుగుపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామారావు, వివిధ గ్రామ పంచాయతీలకార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది, మత్స్య సహకార సంఘాల ప్రతినిధులు, సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## షైన్ హై స్కూల్‌లో ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు...





**బోనకల్, ప్రభాతవార్త :** షైన్ హై స్కూల్ లో సెమీ క్రిస్టమస్ వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు... చిన్నారుల వస్త్రాదరణ అందరిని ఆకట్టుకుంది. చిన్నారులు శాంటాక్లేస్ వస్త్రాదరణ విశేష ఆకర్షణంగా నిలిచింది... ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అన్సర్ పాషా మాట్లాడుతూ, పండగ యొక్క విశిష్టతను తెలిపారు.. విద్యార్థులు ఆటపాటలతో, వేశధారణతో పాఠశాల ఆవరణం లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమం లో పాఠశాల కరెస్పాండంట్ అన్సర్ పాషా, డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ శ్వేత, అడ్మినిస్ట్రేషన్ నాగేశ్వరావు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు...




## గేదెల షెడ్ నిర్మాణంపై అవగాహన

**బోనకల్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో



ఇందిరా మహిళా డైరీ పథకంలో భాగంగా గేదెల షెడ్ నిర్మాణంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ కాటేపల్లి అశ్విని అధ్యక్షతన జరిగిన లబ్ధిదారుల సమావేశంలో టెక్నికల్ అసిస్టెంట్ మాతంగి సురేష్ నిబంధనలు వివరించారు. మధిర నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాల్లో ఒక్కో మండలానికి కోటి రూపాయలు చొప్పున ఈ పథకం కోసం నిధులు మంజూరు అయ్యాయన్నారు. నిబంధనల మేరకు నిర్మాణం పూర్తి చేసుకున్న వారికి రెండు రోజుల వ్యవధిలో 62వేల రూపాయలు చెక్ చేస్తారన్నారు. మరో 12వేల రూపాయలు ఉపాధి హామీ పథకం ద్వారా లభిస్తాయని ఆ నిధులు కూడా వెంటనే ఇచ్చేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామంలో 121 మంది గేదెలు పొందేందుకు లబ్ధిదారులను గుర్తించగా షెడ్ నిర్మాణం కోసం 14 మంది దరఖాస్తు చేసుకోగా అందరికీ మంజూరు చేసినట్లు తెలిపారు. మిగతా వారికి కూడా గ్రామ పంచాయతీ ద్వారా దరఖాస్తు చేసుకుంటే షెడ్ లు మంజూరు చేస్తామన్నారు. ఉపసర్పంచ్ పల్లా కొండలరావు మాట్లాడుతూ షెడ్ లు నిర్మాణంలో రైతుల సూచనలు, సలహాలు తీసుకుని ఆంధ్రప్రదేశ్ లో మాదిరిగా మార్పులు చేయాలని, షెడ్ నిర్మాణం కోసం ఇచ్చే ఎమోంట్ ను పెంచాలని కోరారు. మూడవ వార్డు సభ్యులు బోయినపల్లి పున్నయ్య, సిపిఎం గ్రామ కమిటీ కార్యదర్శి చలమల అజెయ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ దారెల్లి రమేష్, పంచాయతీ అసిస్టెంట్ కొత్తపల్లి రమేష్, లబ్ధిదారులు బోయినపల్లి నవీన్, వడ్డెబోయిన వంశీ, సరస్వతి, శీలం వెంకటేశ్వర్లు, బోయినపల్లి నాగరాజు, రాము తదితరులు పాల్గొన్నారు. గేదెల షెడ్ నిర్మాణంలో నిబంధనల్లో లోపాలపై లబ్ధిదారులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నిబంధనలు గేదెలను కాపాడేలా లేవని, నిబంధనలు రైతులకు అనుగుణంగా మార్చాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని విజ్ఞప్తి చేశారు.

## అమరుల ఆశయాలను సాధిద్దాం

**- 12వ వర్ధంతిలో భద్రయ్యకు సిపిఐ నివాళి**

**- సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు**




**బోనకల్, ప్రభాతవార్త :** నిజాం నిరంకుశపాలన, వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా మట్టి మనుషులు సాగించి అమరులైన అమరుల ఆశయాలను సాధిద్దామని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. మండలంలోని గోవిందాపురం(ఎల్), బోనకల్లలో సిపిఐ సీనియర్ నాయకులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు తమ్మారపు భద్రయ్య 12వ వర్ధంతిలో ఆయన స్థూపానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం గోవిందాపురం (ఎల్) ఉద్యమ కేంద్రంగా ప్రజ్వలించిందని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు, కమ్యూనిస్టు సీనియర్ నాయకులు తమ్మారపు గోవిందు, తమ్మారపు మస్తాన్ల అడుగు జాడల్లో మల్లెల వెంకటేశ్వర్లు నాయకత్వంలో సాయుధ దళంలో తుపాకి రజకార్ల, జాగీందార్లకు ఎదురు నిలిచడని అన్నారు. తెలంగాణలో ఉవ్వెత్తున ఎగిసిన సాయుధ పోరాటానికి నిజాం రాజు తలొగ్గి హైదరాబాద్ విడిచి వెళ్లడన్నారు. నాడు కమ్యూనిస్టులపై నిషేధం విధించడంతో మూడేళ్లపాటు అజ్ఞాతంలోకి వెళ్లడం జరిగిందన్నారు. నిషేధ అనంతరం కమ్యూనిస్టు ఉద్యమాల్లో కీలక భూమిక షోషించరన్నారు. ఈ కార్యక్రమంలో భద్రయ్య కుటుంబ సభ్యులు, సిపిఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జీవాలకు నట్టల నివారణ మందు పంపిణీ



**ముదిగొండ ప్రభాతవార్త:** మండల పరిధిలోని వనంవారికిష్టాపురం, ముదిగొండ, ముత్తారం, వెంకటాపురం గ్రామాలలో పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు (జీవాలు) నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ముదిగొండలో జరిగిన నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని ముదిగొండ గ్రామ సర్పంచ్ కట్టకూరి ఉపేందర్ ముఖ్య అతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి డాక్టర్ పి. అశోక్ మాట్లాడుతూ, జీవాల పెంపకందారులు నట్టల నివారణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జీవాలకు విధిగా నట్టల మందు తాగించడంతో పాటు, ప్రతి సంవత్సరం మందలో ఉన్న గొర్రె పొట్టేలను మార్చుకొని మేలు జాతి గొర్రెలుగా అభివృద్ధి చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివికెపురం పశువైద్యాధికారి డాక్టర్ మన్యం రమేష్, వివికెపురం, ముత్తారం గ్రామ సర్పంచులు జ్ఞానసరళ ఆరోగ్యమేరీ, ఎల్. మమత, ముదిగొండ పంచాయతీ ఎనిమిదో వార్డు సభ్యులు మెట్టెల సతీష్, జీవాల పెంపకందారులు కుర్రి వీరలింగం, ఉసికల బిక్షం, చిర్ర వెంకయ్య, పశువైద్య సిబ్బంది, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

## రేపు ఎల్లుండి బోనకల్ మధిరలో పర్యటించనున్న డిప్యూటీ సీఎం



**మధిర డిసెంబర్ 23 ప్రభాతవార్త:**

మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బుధ గురువారాల్లో నియోజకవర్గంలో పర్యటించనున్నారు. బుధవారం మధ్యాహ్నం 2 గం.లకు బోనకల్ మండలం ముష్టికుంట్ల నుండి చిరు నోముల వరకు నూతనంగా రూ.3.45 కోట్లతో నిర్మించనున్న బీటి రోడ్డుకు భూమి పూజ చేయనున్నారు. అనంతరం రాయన్నపేట గ్రామం నుండి కలకోట వరకు రూ 3.75 కోట్లతో నూతనంగా నిర్మించనున్న బీటి రోడ్డు పనులకు భూమి పూజ చేస్తారు. కార్యక్రమం అనంతరం మధిర క్యాంపు కార్యాలయానికి చేరుకోనున్న డిప్యూటీ సీఎం బుధవారం రాత్రి మండల పరిధిలోని బయ్యారం గ్రామంలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొననున్నారు. రాత్రి మదిరలో బస చేసిగురువారం ఉ. 9 గం.లకు మధిర నుండి బయలుదేరి హైదరాబాద్ తిరిగి వెళ్తారు.

## భరత్ విద్యానికేతన్‌లో ఘనంగా సెమీ క్రెస్తస్ వేడుకలు

**మధిర డిసెంబర్ 23 ప్రభాతవార్త:** పట్టణంలోని భరత్ కిడ్స్ అండ్ టెక్నో స్కూల్లో క్రిస్టమస్ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మధిర తహసిల్దార్ ఆర్. రాంబాబు కేకును కట్ చేయగా, ఈ కార్యక్రమంలో ..పాస్టర్లు ప్రసాద్, చందారావు ప్రార్థనలతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డైరెక్టర్ విద్యాలతా వెంకటరెడ్డి ఏసుప్రభువు యొక్క జననం ఆయన ప్రపంచానికి ఇచ్చిన శాంతి, సహనము, త్యాగము కరుణ అంశాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థినీ విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ..ప్రిన్సిపల్ లు కోటేశ్వరావు , ఉమా, ఇంచార్జెస్ రవీందర్ రెడ్డి, స్రవంతి, అజీమ్, గణేష్, విష్ణు, రాజేశ్వరి, రాజ్యలక్ష్మి, ధనుష, ప్రశాంతి, ప్రియాంక, శిల్ప, నీలిమ, పూజిత, ఇషిత, వరలక్ష్మి, పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.



## ఘనంగా పీవీ నరసింహారావు వర్ధంతి వేడుకలు

**మధిర డిసెంబర్ 23 ప్రభాతవార్త :** భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ పివి నరసింహారావు 21వ వర్ధంతిని మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కృష్ణాపురం సర్పంచ్ భూక్య నాగేశ్వరరావు , నాయకులు కర్నాటి రామారావు పత్తేపరపు సంగయ్య షేక్ జహంగీర్ బోడేపూడి గోపి బొల్లెద్దు రాజేంద్ర, మోదుగు బాబు, సువర్ణ కంటి రామకృష్ణ, మైలవరపు చక్రి, జాకిర్ హుస్సేన్,..సాలిక సురేష్, కర్నాటి శీను, తోట సాయి పాల్గొన్నారు.



## ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని పి హెచ్ సి వద్ద ధర్నా.....

**బోనకల్, ప్రభాతవార్త :**




మండల కేంద్రంలోని పిహెచ్సి వద్ద ఆశ వర్కర్లు తమ సమస్యలను పరిష్కరించాలని మంగళవారం ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు మండల కన్వీనర్ నరేష్ కో కన్వీనర్ బోయినపల్లి వీరబాబు మాట్లాడుతూ ప్రస్తుతం సర్వే వేతనాలు గతము నుండి పెండింగ్లో ఉన్న వేతనాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఫిక్స్డ్ వేతనం 18000 వెంటనే ఇవ్వాలని కోరారు ఈ సమస్యలతో కూడిన వింత పత్రాన్ని బోనకల్ పిహెచ్సి డాక్టర్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటి నాయకులు షేక్ బుజ్జి మేస్త్రి ఆశా వర్కర్ల నాయకులు రావణ సరోజిని కొంగర వెంకటరమణ మరీదు లీలా కుమారి ఇరువు యశోద నక్కల నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వేడుకల్లో పాల్గొనాలని డీఈఓకు ఆహ్వానం...

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** ఈ నెల 28వ తారీఖున జరిగే గోల్డెన్ జూబ్లీ గురుకుల పాఠశాల కిన్నెరసాని వేడుకకు హాజరు కావాలని జిల్లా విద్యాశాఖ అధికారిణి బి. నాగలక్ష్మి ్మకి పూర్వ విద్యార్థి సంఘ నాయకులు రమేష్ రాథోడ్ ఆహ్వానం పలికారు. మంగళవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో త్వరలో జరిగే గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాల కిన్నెరసాని డ్యామ్ సైట్ లో జరిగే 50ఏళ్ల పండుగ భారీ ఎత్తున జరుగుతుందని, ఆ స్వర్ణోత్సవ వేడుకకు హాజరుకావాలని పూర్వ విద్యార్థుల సంఘం తరపున రమేష్ రాథోడ్ ఆహ్వానించినారు. తప్పక హాజరవుతానని జిల్లా విద్యాశాఖ



అధికారిణి స్పందించారు అని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో వెంకట్, భాస్కర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నజీరుద్దీన్

**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** నూత్ననగా బాధ్యతలు స్వీకరించిన 108,102 సేవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నజీరుద్దీన్ మంగళవారం కొత్తగూడెం ఎంసీహెచ్ వైద్యశాలలో ఉన్న 108, 102 అంబులెన్స్ కార్యాలయాన్ని సందర్శించారు. జిల్లా సమన్వయకర్త సతీష్ కుమార్, అంబులెన్స్ సిబ్బంది నూతన ప్రోగ్రాం మేనేజర్ కి పూల బొకేతో స్వాగతం పలికారు. అనంతరం నియోనేటల్ అంబులెన్స్ ను సందర్శించి అంబులెన్స్ లో ఉన్న పరికరాలు , మానిటర్, వెంటిలేటర్, పరికరాను వాటి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయకర్త సతీష్ కుమార్ ,108, 102 సిబ్బంది పాల్గొన్నారు.





## ఎస్బి ఎంక్వైరీ ఆఫీసర్ తిరుపతికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రశంస

**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 23:**



పోలీస్ శాఖలో స్పెషల్ బ్రాంచ్ ఎంక్వయిరీ ఆఫీసర్ గా జూలూరుపాడు ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న తిరుపతిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ మంగళవారం ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల విధుల్లో బాధ్యతగా ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఆయనకు ప్రత్యేక గుర్తింపు లభించింది. దీంతోపాటు దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్లో కోర్టు కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న సమయంలో ఓ హత్య కేసులో ఐదుగురు నిందితులకు కోర్టులో యావజ్జీవ కారాగార శిక్ష పడేవిధంగా ఆయన కృషి చేశారు. విధుల పట్ల అంకితభావంతో పనిచేసిన కానిస్టేబుల్ తిరుపతిని క్రైమ్ కేసు విషయంలో అప్పట్లోనే గత మే నెలలో ఉన్నతాధికారులు అభినందించారు. ఎన్నికల విధులతోపాటు, కోర్ట్ కానిస్టేబుల్ గా బాధ్యతాయుతంగా పనిచేసిన స్పెషల్ బ్రాంచ్ ఎంక్వయిరీ ఆఫీసర్ తిరుపతికి ఎస్పీ రోహిత్ రాజు ప్రశంసా పత్రాన్ని అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.

## క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు విజయవంతం...

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:**






కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, బసవ తారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ సౌజన్యంతో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పాల్వంచ-కొత్తగూడెం మున్సిపల్, కార్పొరేషన్ కమిషనర్ సుజాత పాల్గొన్నారు. ఈ క్యాంపులో దాదాపు 300 మంది ప్రజలు క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గూడూరు సత్యనారాయణ, అనుబోస్ కాలేజ్ చైర్మన్ భరత్, డాక్టర్ రేణుక, బసవ తారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఆంకాలజిస్ట్, కొల్లి ఫౌండేషన్ ఫౌండర్ కల్పనా చౌదరి, కొత్వాల శ్రీను పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని నిర్వాహకులు కొల్లి ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ రూప్లా నాయక్ తెలిపారు.

## ప్రతి ఒక్కరూ సామాజికంగా సమాజసేవలో ముందుండాలి...

- కొల్లి ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం
- రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** సమాజంలోని ప్రతి



ఒక్కరూ సామాజికంగా సమాజ సేవలో ముందుండాలి అనీ, కొల్లి ఫౌండేషన్ సేవలు అభినందనీయమని, ప్రశంసనీయమని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ పట్టణం పరిధిలోని ..అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీ ఆవరణలో కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, హైదరాబాద్ బసవతారకం ఇండోఅమెరికన్ కాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ ద్వారా ఉచిత కాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్వాల పాల్గొని, వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... సమాజ సేవ ప్రతి పౌరుని బాధ్యత అనీ అన్నారు. ఈ కార్యక్రమంలో 300 మందికి పైగా ప్రజలు పరీక్షలు చేయించుకోగా, కాకతీయ కమ్యూనిటీ ఫౌండేషన్ చైర్మన్ గూడూరు సత్యనారాయణ, అనుబోస్ విద్య సంస్థల చైర్మన్ తలశిల భరత్, కొత్తగూడెం కార్పొరేషన్ చైర్మన్ సుజాత, మల్లెల రవిచంద్ర, కొల్లి కల్పనా చౌదరి, రూప్లా, కోండం వెంకన్న, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# వైద్యో.. నారాయణ.. హరి...

- ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి పునర్జన్మ అందించడం అభినందనీయం
- పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు, వైద్య సిబ్బంది సేవలు భేష్
- కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు



**పాల్వంచ, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** ఆశే లేని చోట ఆయువు పోసి ఓ వ్యక్తి ప్రాణాలు కాపాడిన డీసీ హెచ్ఎస్ డా. జి. రవిబాబు, వైద్యబృందం సేవలు అభినందనీయమని కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రశంసించారు. ఈ మేరకు అయిన మంగళవారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఈనెల 9న పశ్చిమ బెంగాల్కి చెందిన బిశాల్ తమంగ్ గొంతుకోసుకుని ప్రాణాపాయస్థితికి చేరుకున్నాడునీ వెంటనే స్పందించిన డాక్టర్ రవి బాబు, వైద్య బృందం డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ సోమరాజు దొర, ఈ ఎన్ టి వైద్యులు, ఆస్పత్రి సిబ్బంది పాల్వంచ సామాజికాసుపత్రిలో రెండు గంటలు శ్రమించి శస్త్రచికిత్స చేసి అతనికి ప్రాణం పోశారునీ తెలిపారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో మాత్రమే జరిగే ఆపరేషన్ను కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో దిగ్విజయంగా పూర్తి చేయడం అభినందనీయమని కొనియాడారు. పేదవర్గాల ప్రభుత్వ వైద్యశాలల్లో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు వైద్య సిబ్బంది చేస్తున్న కృషిని ప్రతి ఒక్కరు అభినందించి మరింతగా ప్రోత్సహించాల్సిందేనని, తన నియోజకవర్గ పరిధిలోని పాల్వంచ ప్రభుత్వ వైద్యశాలలో ఈ ఘటన చోటుచేసుకోవడం ఆనందంగా ఉందని, ప్రభుత్వ వైద్యంపై నమ్మకం లేని పరిస్థితిలో పాల్వంచలో జరిగిన శస్త్రచికిత్సతో సామాన్య, పేద వర్గాల చూపు ప్రభుత్వ ఆస్పత్రులవైపు మళ్లించేందుకు దోహదపడుతుందని కూనంనేని పేర్కొన్నారు.

## టీజి టెట్ పరీక్షలను వాయిదా వేయాలి

- టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు

**ఆళ్లపల్లి డిసెంబర్ 23 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం టెట్ పరీక్షలను వాయిదా వేయాలని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అన్ని రాష్ట్రాలలో 2010 కంటే ముందున్నటువంటి ఉపాధ్యాయులందరికీ సుప్రీంకోర్టు టెట్ పరీక్షలు జనవరి 3 నుండి రాయమనడంతో సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులందరు వేల సంఖ్యలో ఈ




పరీక్షలు రాయడానికి అప్లికేషన్లు నమోదు చేసుకున్నారని తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు నిర్వహించడంతో ఉపాధ్యాయులందరు రిటర్నర్ అధికారులుగా ప్రొసీడింగ్ పోలింగ్ అధికారులుగా మూడు విడుతల లో ఎన్నికలలో ఉపాధ్యాయులందరు నిమగ్నమై పాల్గొనడం జరిగిందని ఉపాధ్యాయులందరూ టెట్ పరీక్షలకు సిద్ధం కాలేకపోతున్నారని కావున జనవరి 3 నుండి జరిగేఈ టెట్ పరీక్షలను ఒక నెల రోజులు వాయిదా వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని వారన్నారు.




## జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.రామారావు**



**ఖమ్మం వైద్య విభాగం డిసెంబర్ 23 (ప్రభాతవార్త):**

ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని పాఠశాల విద్యార్థుల కంటి ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి.రామారావు తెలిపారు. ప్రభుత్వ, ప్రభుత్వ సహాయ పాఠశాలలు, గిరిజన సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ, మైనారిటీ సంక్షేమ, సామాజిక సంక్షేమ, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, మదర్సాలు ఇతర విద్యాసంస్థల్లో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు కంటి పరీక్షల కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చూపు లోపాలు, దృష్టి సంబంధిత సమస్యలను తొలిదశలోనే గుర్తించి, అవసరమైన చికిత్సలు అందించడం జరుగుతుంది. జిల్లాలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఈ కంటి పరీక్షల కార్యక్రమం అమలు చేయబడుతుందని పేర్కొన్నారు. కంటి పరీక్షలను పారా వైద్య కంటి అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించనుండగా, పిల్లల ఆరోగ్య పరీక్షల బృందాలు సహకరించనున్నాయి. ప్రతి బృందానికి ఇద్దరు ఆశా కార్యకర్తలు సహాయంగా వ్యవహరించనున్నారు. రోజుకు సగటున రెండువందల యాభై నుంచి మూడు వందల మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బృందాల రాకపోకల కోసం వాహన సౌకర్యం కూడా కల్పించబడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమం ఈ నెల ఇరవై రెండవ తేదీ నుండి జిల్లా వ్యాప్తంగా ప్రారంభమవుతుందని, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. కంటి పరీక్షల పురోగతిని ప్రతిరోజూ పర్యవేక్షి ంచి నివేదికలు ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ తెలియజేసింది. మరియు డాక్టర్ డి.రాములు నాయక్, హెచ్.ఓ.డి. ఆప్తమాలజీ మరియు డాక్టర్ వేణు మాధవరావు డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. ఈ ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## అలరించిన సిరివెన్నెల సంగీత విభావరి

**ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 23 ప్రభాతవార్త:**

సిరివెన్నెల కల్చరల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఘంటసాల కల్చరల్ అసోసియేషన్ సహ సమర్పణలో మంగళవారం రాత్రి ఖమ్మం వర్తక సంఘం భవన్ లో జరిగిన సినీ సంగీత విభావరి ప్రేక్షకులను అలరించారు. ఈ కార్యక్రమంలో దేవి ప్రియా మాలతి నాయుడు స్నేహ లక్ష్మీ ్రనారాయణ ఫణీ కుమార్ సురేఖ దేవి ప్రకాష్ నందు వీవీరెడ్డి పావని కీర్తన జయప్రకాష్ జగదీశ్వర్ లు ఆలపించిన గీతాలు ప్రేక్షకులను రంజింప చేశాయి. ఆ పాత మధురమైన రసమాధురమైన పాటలను గాయనీ గాయకులు ఆలపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.



## చదువులోనే కాదు సద్గుణాలలోనూ త్రివేణి అందరికంటే ముందే

**- త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి**

**- త్రివేణిలో విద్యార్థులకు సత్కారం తల్లిదండ్రులకు సన్మానం**

**ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 23, ప్రభాతవార్త:**





202425 విద్యా సంవత్సరంలో త్రివేణి పాఠశాల నుండి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు మంగళవారం త్రివేణి యాజమాన్యం సత్కారం చేయడం జరిగింది. త్రివేణి పాఠశాలలోని సత్తుపల్లి ఖమ్మం బ్రాంచ్ లకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఈ సత్కారాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ.. త్రివేణి విద్యార్థులు కేవలం చదువులోనే కాదు సద్గుణాలలోనూ అందరికంటే ముందుంటారని నిత్యం తమ యొక్క నైపుణ్యాలను పెంచుకోవడం కోసం ప్రయత్నం చేయడానికి త్రివేణి ఎల్లప్పుడూ అనుకూలమైన అవకాశాలను కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలైన విద్యార్థుల తల్లిదండ్రులు త్రివేణి పాఠశాల తమకు ఒక మైలురాయి వంటిదని త్రివేణి పాఠశాలలో చదివించడం ఎంతో గర్వకారణం అని తెలియజేశారు. ఇదే కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ..ప్రతి వ్యక్తి,ప్రతి విద్యార్థి తనను తాను ఎల్లప్పుడూ తీర్చిదిద్దుకుంటూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సైకాలజిస్ట్ మోటివేషనల్ స్పీకర్ కార్పొరేట్ ట్రైనర్ డాక్టర్ వంగిపురపు శ్రీనాథ చార్యులు , సి ఏ సి నటరాజ్, సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, ఖమ్మం త్రివేణి పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, సత్తుపల్లి త్రివేణి పాఠశాల ప్రిన్సిపాల్ సరిత, వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**- సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం**

**ఖమ్మం వైద్య విభాగం డిసెంబర్ 23 (ప్రభాతవార్త):**



ఆశ వర్కర్లకు డిసెంబర్ లో చేసే లెప్రసీ సర్వేకు అదనంగా డబ్బులు చెల్లించాలి, గతంలో పెండింగ్లో ఉన్న లెప్రసీ పల్స్ పోలియో ఎలక్షన్ డ్యూటీ డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం ముస్తాపనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కి సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ లో లెప్రసీ సర్వే చేయాలని ఆదేశాలు ఇచ్చిందని ఆ సర్వే కూడా డబ్బులు చెల్లించకుండానే ఫ్రీగా చేయాలని చేసిన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆ సర్వేకు అదనంగా డబ్బులు చెల్లించాలని గతంలో సర్వే చేసిన లెప్రసీ పెండింగ్ బిల్లులను మరియు పల్స్ పోలియో ఎలక్షన్ డ్యూటీ చేసిన వాటికి డబ్బులు వెంటనే ఇవ్వాలని లేని పక్షంలో సర్వే చేయబోమని ఖమ్మం ముస్తాపనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కి సీఐటీయూ ఖమ్మం ముస్తపానగర్ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ సీఐటీయూ పిన్నింటి రమ్య మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫిక్స్డ్ వేతనం 18000 ఇస్తామని ఎన్నికలు హామీ ఇచ్చారని రెండు సంవత్సరాలు కంప్లీట్ అయిన హామీ నేటి వరకు అమలు చేయలేదని వెంటనే ఆశా కార్యకర్తలకు పెండింగ్ వేతనాలతో పాటుగా ఫిక్స్డ్ వేతనాలు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో 15 రోజుల సమ్మె కాలపు పారితోష్కారిణి వెంటనే రిలీజ్ చేయాలని ఆశా కార్యకర్తలు అందరకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 15 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ .ఆశాలకు పనివారు తగ్గించాలని పారిపోసుకోలేని పనులు చేయించుకోకూడదని ఆశాలకు రక్షణ కల్పించాలి డ్యూటీలు వేసే సందర్భంగా వాహనంతో పాటు సిబ్బంది ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ్వ, రమణ, కోశాధికారి నాగమణి నాయకులు విజయ, నిర్మల, శేషిరేక, రాజ్యలక్ష్మి ్మ, జ్యోతి, సునీత తదితరులు పాల్గొన్నారు.

## ప్రియదర్శినిలో మార్గదర్శకంగా క్యాంపస్ ఇంటర్వ్యూలు

**ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 23, ప్రభాతవార్త:**



ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో ఎంబీఏ ఫైనల్ ఇయర్ అవుట్గోయింగ్ బ్యాచ్‌ల విద్యార్థుల కోసం ఐడిఎఫ్సి ఫస్ట్ బ్యాంక్ సంస్థ టైమ్స్ ప్రో సహకారంతో అసోసియేట్ మేనేజర్ పోస్టుల భర్తీకి క్యాంపస్ ఇంటర్వ్యూలను విజయవంతంగా నిర్వహించింది. ఈ క్యాంపస్ డ్రైవ్‌లో అప్టిట్యూడ్ టెస్ట్, గ్రూప్ డిస్కషన్ వ్యక్తిగత ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక ప్రక్రియ నిర్వహించగా, మొత్తం 70 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా ప్రతిభ ఆధారంగా 19 మంది విద్యార్థినులు ఎంపికయ్యారని. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.33,000 వేతనం అందించనున్నట్లు కళాశాల చైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే మా ప్రధాన లక్ష ్యం. ఐడిఎఫ్సి ఫస్ట్ బ్యాంక్ వంటి ప్రతిష్టాత్మక సంస్థతో జరిగిన ఈ క్యాంపస్ డ్రైవ్ విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది అవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా టైమ్స్ ప్రో సంస్థ తో కళాశాల అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్, టైమ్స్ ప్రో ప్రతినిధి ఎన్. రాకేష్ బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ కళాశాల ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ పి విజయలక్ష్మి ,అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ ,ఎంబీఏ అధ్యాపకులు, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ తివారి మన్మోహన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏఐసిసి ఇన్చార్జ్ కు సన్మానం చేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు

**ఖమ్మం డిసెంబర్ 23(ప్రభాతవార్త):**



ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏఐసిసి ఇన్చార్జ్ శ్రీ విశ్వనాథన్ నియమించారు. మంగళవారం ఖమ్మం విచ్చేసిన సందర్భంగా వారిని రాష్ట్ర యువ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ వడ్డేబోయిన నరసింహారావు, ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, సీనియర్ నాయకులు శెట్టి రంగారావు మర్యాదపూర్వకంగా కలిసి వారిని సన్మానించారు. వీరితోపాటు కెకెసి జిల్లా అధ్యక్షులు సి హెచ్ విప్లవ్ కుమార్, టూటౌన్ కాంగ్రెస్ నాయకులు నల్లమల వేణు, సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి, పాలడుగు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టం నూతన బిల్లులను దగ్ధం చేసిన సిపిఎం

**- ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చే బిల్లును ఉపసంహరించుకోవాలి**



**అశ్వాపురం, ప్రభాతవార్త డిసెంబర్ 23:**
కేంద్రంలో అధికారంలో వున్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ పార్లమెంట్లో జి రామ్ జి ఉపాధి బిల్లును ప్రవేశపెట్టిందని,వ్యవసాయ కార్మికులకు,పేదలకు తీవ్రంగా నష్టం చేసే ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని సిపిఎం అశ్వాపురం మండలం కమిటీ ఆధ్వర్యంలో బిల్లు ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలియజేసారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలగాని బ్రహ్మాచారి, రేపాకుల శ్రీనివాస్ లు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన అంగ బలంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దుచేసి ఆ స్థానంలో జి రాంజీ ఉపాధి బిల్లును తీసుకురావడం జరిగిందని ఇది దేశంలోని వ్యవసాయ కార్మికులకు, పేద రైతులకు తీవ్ర నష్టమని అన్నారు. పాత బిల్లుకు సంబంధించి మహాత్మా గాంధీ పేరు మాత్రమే మారుస్తున్నామని ఇది మెరుగైనటువంటి బిల్లు అని 100 రోజుల పని 125 రోజులు పెంచుతున్నామని ఎన్ డి ఏ పార్లమెంటులో వాదించడం దుర్మార్గమని అన్నారు. కోట్లాదిమంది గ్రామీణ వ్యవసాయ కార్మికులు ఇతర పేదలకు భరోసాగా ఉన్న 100 రోజులు పని కల్పించే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దు చేయాలని ఆలోచన బిజెపి ప్రభుత్వం అనేక సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తూ వచ్చిందని ఈ ఆలోచన తుది రూపం జి రామ్ జి బిల్లు ద్వారా ఈరోజు ఇచ్చిందని అన్నారు. జి రామ్ జి బిల్లు ద్వారా గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కాస్త పథకం రూపంలోకి మార్పు చేశారని వారు విమర్శించారు. రానున్న కాలంలో గ్రామీణ పేదలు పనిని హక్కుగా పొందే అవకాశం ఉండదని అన్నారు. జి రాంజీ ఉపాధి బిల్లులో 60 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని పేర్కొనటం ఉపాధి చట్టాన్ని నీరుగార్చటమే అన్నారు. దీనివల్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దయాదాక్షిణ్యల మీదనే ఈ పథకం అమలు కావడానికి అవకాశం ఉందని విమర్శించారు.పని ప్రదేశాలలో యంత్రాల వినియోగం పై ఉన్న నిషేధాన్ని కూడా ఈ బిల్లులో ఎత్తివేశారని,ఇది కాంట్రాక్టర్లకు అనుకూలమైన నిర్ణయం అని అన్నారు. 2004 లో సిపిఎం వామపక్ష పార్టీల సపోర్టుతో ఏర్పడిన యూపీఏ ప్రభుత్వంపై వత్తిడి చేసి గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సిపిఎం వామపక్ష పార్టీలు తీసుకువచ్చాయని గుర్తు చేశారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా ఇచ్చి చట్టాన్ని రద్దు చేయడం వల్ల కోట్లాదిమంది పేదలకు నష్టం వాటిల్లనున్నదని వారు అన్నారు.తక్షణమే జీ రామ్ జీ ఉపాధి బిల్లును ఉపసంహరించుకొని పాత గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గద్దల శ్రీనివాసరావు,మండల కార్యదర్శి పాయం నర్సింహారావు,మండల కమిటీ సభ్యులు దండి రాములు, పినికేశి సుధాకర్ రెడ్డి,పగడాల అశోక్ రెడ్డి మండెపుడి సాంబశివరావు,మోకాళ్ళ రమేష్ పాల్గొన్నారు.




## ఘనంగా వాడబలిజ సర్పంచులకు సన్మానం

**- రాబోయే ఎన్నికల్లో సత్తా చాటాలి**

**- రాష్ట్ర వాడ బలిజ సేవా సంఘం అధ్యక్షులు దర్ర దామోదర్**

**పినపాక, ప్రభాతవార్త, డిసెంబర్ 23:**



మండల పరిధిలోని పాత రెడ్డిపాలెం,వెంకట్రావ్ పేట గ్రామ పంచాయతీల సర్పంచులకు మంగళవారం రోజున వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్,ఉపాధ్యక్షులు గగ్గురి రమణయ్య ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికలలో గెలుపొందిన గ్రామపంచాయతీ సర్పంచులు నాగకుమారి,సింధూజ లకు శుభాకాంక్షలు తెలిపి శాలువ కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఇదే ఐక్యతను కొనసాగించాలని రాబోయే స్థానిక ఎన్నికలలో జడ్పిటిసి,ఎంపిటిసి లను సైతం అత్యధిక మెజార్టీతో గెలిపించి మన ఐక్యతను చాటి ముందుకు సాగాలని కోరారు.జై వాడబలిజ జై జై వాడబలిజ అంటూ నినాదాలతో యువకులు నినదించారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బొల్లె నరేష్,మండల అధ్యక్షులు గగ్గురు ఖాదర్ బాబు,గ్రామ కుల పెద్దలు తోట నరసింహ,తోట రాంబాబు,వాజేడు మండల అధికార ప్రతినిధి బొల్లె ఆదినారాయణ,ములుగు జిల్లా ఇన్చార్జి ఆదినారాయణ,తోట రాజేష్,పానెం రామారావు,శ్రీకాంత్,తోట బాలకృష్ణ, పాపారావు,రాంబాబు,తోట రాజు, తోట బచ్చయ్య,తోటసూర్యం,సర్వేశ్వరరావు,సీతారాములు,కొప్పుల లక్ష్మణ్, ప్రవీణ్ సందీప్, హరీష్,యల్లయ్య, కన్నయ్య పాల్గొన్నారు.

## ఆపద అంటే ముందుంటా... ఆదుకుంటా..

**- వార్డు సభ్యులు రామగిరి శశిరేఖ భాస్కర్**

**అశ్వాపురం, ప్రభాతవార్త డిసెంబర్ 23:**
మొండికుంట లో అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన సిరసవాడ శ్రీనివాస్ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న మొండికుంట గ్రామపంచాయతీ 8వ వార్డు సభ్యులు రామగిరి శశిరేఖ భాస్కర్ వారికి అరక్వింటా బియ్యంతో పాటు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చలమల్ల శివారెడ్డి, శివారపు డాక్టర్ బాబు, తాటిపాముల రమేష్, తెల్లం లాలయ్య, అంబటికర్ర శ్రీనివాస్, పాయం ఎర్రయ్య, దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు



## ఎమిలీలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**అశ్వాపురం, ప్రభాతవార్త డిసెంబర్ 23:**
అశ్వాపురం మండల కేంద్రం లోని ఎమిలీ పాఠశాలలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణం క్రిస్మస్ అలంకరణలతో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.విద్యార్థులు క్రిస్మస్ గీతాలు ద్వారా యేసుక్రీస్తు జన్మ సందేశాన్ని చక్కగా ప్రదర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గోపినాథ్ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ,శాంతి,సేవాభావానికి ప్రతీక అని ప్రపంచమంతా చేసుకునే పండుగ క్రిస్మస్ అని తెలిపారు.విద్యార్థులు ఈ విలువలను తమ జీవితాల్లో పాటించాలని సూచించారు.కార్యక్రమం అనంతరం చివర్లో విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి వేడుకలను ఆనందంగా ముగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## రామకృష్ణ మెమోరియల్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణి

**పినపాక, ప్రభాతవార్త,డిసెంబర్ 23:** మండల పరిధిలోని అమరారం



గ్రామపంచాయతీ కొత్తూరు కాలనీలో మంగళవారం రామకృష్ణ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ అరుణ నేతృత్వంలో గ్రామస్తులకు దుస్తులు, దుప్పట్లు,చలి కోట్లు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఎన్నో ఉచిత సేవా కార్యక్రమాలను నిరంతరంగా కొనసాగించడం జరుగుతుంది అని తెలిపారు.ముఖ్యంగా చలికాలంలో అవసరమైన దుస్తులు,దుప్పట్లు అందించడంతో నిరుపేద కుటుంబాలను చలి బారినుంచి ఉపశమనాన్ని కలిగించడమే లక్ష్యమని పేర్కొన్నారు.సేవా కార్యక్రమం సందర్భంగా సహాయం అందుకున్న గ్రామస్తులు ట్రస్ట్ నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో పేదల జీవనానికి తోడ్పడతాయని వారు అభిప్రాయపడ్డారు.గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక బాధ్యతతో ముందుకు వస్తున్న సేవా సంస్థల కృషి అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కాయం అరుణతో పాటు కాయం భవాని,సోయం పప్పి,కాయం శేఖర్,కొట్టెం ప్రసాద్,బిజ్జ రామారావు, బిజ్జ రమేష్,సోయం సుదర్శన్,చింత ముత్తయ్య, రేగా సుదర్శన్,రేగా నారాయణ,తాటి సందీప్, రేగా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో సిసి రోడ్డు భూమి పూజ

**మణుగూరు, ప్రభాతవార్త డిసెంబర్23:** పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని మటన్ మార్కెట్ వద్ద నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డుకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాభివృద్ధి దిశగా మౌలిక సదుపాయాల విస్తరణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. సిసి రోడ్డు నిర్మాణంతో మార్కెట్ ప్రాంతంలో వ్యాపారులు, ప్రజలకు రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారతాయని అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, ఏఈ సత్య, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు , శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు , 14 టైర్ యూనియన్ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, వ్యాపారులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## గోదావరిలో గుర్తించిన మృతదేహం

**- ములుగు జిల్లా వెంకటాపురంలో మిస్సింగ్ కేసు నమోదు**

**పినపాక, ప్రభాతవార్త, డిసెంబర్ 23:**
మండల పరిధిలోని టీ కొత్తగూడెం గ్రామపంచాయతీ గోదావరిలో మంగళవారం గుర్తు తెలియని శవం కొట్టుకొని వచ్చింది. గమనించిన స్థానికులు వెంటనే ఇ బయ్యారం పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టారు. మృతుడు ములుగు జిల్లా వెంకటాపురం గ్రామానికి చెందిన డిగ్రీ ఫస్ట్ ఇయర్ చదువుతున్న జయపాల్ గా గుర్తించారు.డిసెంబర్ 18 వ తేదీన వెంకటాపురం పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా మంగళవారం గోదావరిలో శవం కనుగొన్నారు.సంఘటన స్థానానికి చేరుకున్న వెంకటాపురం పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లుగా తెలిపారు.

# ఇల్లందులో కోతులు, కుక్కల స్వైర విహారం

- భయాందోళనలో పట్టణ ప్రజలు
- పది కోళ్లను పొట్టనబెట్టుకున్న వీధికుక్కలు
- మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించిన మాజీ కౌన్సిలర్ వీణ వాసు

ఇల్లందు, డిసెంబర్ 23 ప్రభాతవార్త:

ఇల్లందు పట్టణంలో కోతులు, వీధికుక్కల బెడద రోజురోజుకూ మితిమీరిపోతోంది. గుంపులు గుంపులుగా తిరుగుతున్న ఇవి పట్టణ వాసులను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. తాజాగా 5వ వార్డులో కుక్కల దాడిలో పది కోళ్లు మృతి చెందడం, అంతకుముందు కోతుల దాడిలో వృద్ధురాలు గాయపడటంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.



- జీవనాధారాన్ని దెబ్బతీసిన కుక్కల దాడి



పట్టణంలోని ఐదో వార్డుకు చెందిన రాజయ్య అనే నిరుపేద తన ఇంటి వద్ద కోళ్లను పెంచుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అయితే, సోమవారం రాత్రి వీధికుక్కలు ఒక్కసారిగా దాడి చేయడంతో పది కోళ్లు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. తనకున్న ఏకైక జీవనాధారం కోల్పోవడంతో రాజయ్య కన్నీరు మున్నీరవుతున్నాడు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని ఆయన వేడుకుంటున్నారు. వరుస దాడులతో వణుకుతున్న జనంగత కొన్ని రోజులుగా ఆర్ అండ్ ఆర్ కాలనీలో కోతుల దాడి పెరిగింది. ఇటీవల ఓ వృద్ధురాలు కోతుల దాడిలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రి పాలయ్యారు. చిన్నపిల్లలు, వృద్ధులు ఒంటరిగా బయటకు రావాలంటేనే గజగజ వణికిపోతున్నారు. మున్సిపల్ అధికారులు గతంలో కొన్ని కోతులు, కుక్కలను పట్టుకున్నప్పటికీ, ఆ చర్యలు అరకొరగానే సాగాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంతతి విపరీతంగా పెరిగిపోవడంతో సమస్య మళ్లీ మొదటికొచ్చింది.

- అధికారులకు వినతి

పట్టణంలోని ఐదవ వార్డులో కుక్కల బెడదను తక్షణమే అరికట్టాలని కోరుతూ మాజీ కౌన్సిలర్ వీణ వాసు మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పించేలా ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి కోతులు, కుక్కలను బంధించాలని ఆమె డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరి నశించాలి

- ఇల్లందులో వామపక్షాల నిరసవీజీజీ రామ్ జీ బిల్లు ప్రతుల దగ్ధం..
- మహాత్మా గాంధీ పేరు తొలగించడంపై ఆగ్రహం

ఇల్లందు అర్బన్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:





కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా ఇల్లందు పట్టణంలో వామపక్ష పార్టీలు భారీ నిరసన చేపట్టాయి. మంగళవారం స్థానిక కొత్త బస్టాండ్ సెంటర్లో సీపీఎం, సీపీఐ, సీపీఐ ప్రజాపంద, న్యూ డెమోక్రసీ ఎన్.డిపార్టీల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన ఖివీజీజీ రామ్ జీఖి బిల్లు ప్రతులను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా వామపక్ష నాయకులు ఎస్.ఏ. నబి, నాయిని రాజు, బంధం నాగయ్య, తోడేటి నాగేశ్వరరావు, రామ్ సింగ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దాదాపు రెండు దశాబ్దాలుగా గ్రామీణ పేదలకు కొంగుబంగారంగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని వారుఆరోపించారు.పేరు మార్పుపై అభ్యంతరం 2005లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించాలనే దురుద్దేశంతోనే కేంద్రం ఖివికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అజీవిక మిషన్ (గ్రామిన్)ఖి పేరుతో కొత్త చట్టాన్ని తెచ్చిందనివిమర్శించారు. రాష్ట్రపతి ఆమోదంపై అసహనం: ఆదివారం ఈ బిల్లుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం చేయడం సరైన చర్య కాదని వారు అభిప్రాయపడ్డారు. సంస్కరణల పేరిట మోసం ఖివికసిత్ భారత్ 2047ఖి లక్ష్యం పేరుతో బిజెపి ప్రభుత్వం గ్రామీణ ఉపాధి రక్షణ చట్టాలను కనుమరుగు చేస్తోందని, ఇది పేదల పొట్ట కొట్టడమేనని మండిపడ్డారు.ఈ నిరసన కార్యక్రమంలో తిలక్ నగర్ ఉపసర్పంచ్ షేక్ ఖాసిం, వార్డు మెంబర్ బాసిపాక రవి, షేక్ యాకుబ్ షావలి, బుర్ర వెంకన్న, మన్యం మోహన్ రావు, అబ్బాస్, బాస శ్రీను, సత్యనారాయణ, ఆర్. బోస్, శ్రీరామ్ కోటయ్య, బుర్ర రాఘవులు, పృద్వి, వీరభద్రం, శ్యామ్, చంద్రమోళి, రాజు, సత్యనారాయణ కోరి, అజ్మీర సాయి తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## కంటిపాపల్లా చూసుకోవాల్సిన వారు కాలగర్భంలో..

- దిక్కులేని స్థితిలో వృద్ధుడు
- ఆదుకోవాలని వేడుకోలు

ఇల్లందు అర్బన్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:



అతనో అభాగ్యుడు.. కన్నకొడుకు, తోడుండాల్సిన భార్య కళ్లముందే అనంతలోకాలకు వెళ్ళిపోయారు. వృద్ధాప్యంలో అండగా ఉండాల్సిన కుటుంబం దూరం కావడంతో, ఇల్లందు పట్టణంలోని కరెంటు ఆఫీస్ పక్కన గల ఏపలగడ్డ తండాలో గుగులోత్ దేవ్లా అనే వృద్ధుడు అత్యంత దయనీయ స్థితిలో జీవనం సాగిస్తున్నాడు.వివరాల్లోకి వెళ్తే..గుగులోత్ దేవ్లా (తండ్రి: లేట్ బల్లు) కుటుంబం అంతా చనిపోవడంతో ప్రస్తుతం ఒంటరివాడయ్యాడు. భార్య నీలా, కొడుకు రవి మరణించాక అతనికి కనీసం ఉండటానికి ఇల్లు, తినడానికి తిండి లేని పరిస్థితి ఏర్పడింది. నడవలేని స్థితిలో ఉన్న దేవ్లా, తండాలోని చుట్టుపక్కల ఇళ్లలో భిక్షాటన చేస్తూ తన కడుపు నింపుకుంటున్నాడు.చలికి వణుకుతూ.. ఆకలితో అలమటిస్తూ..ప్రస్తుతం కురుస్తున్న తీవ్రమైన చలికి తట్టుకోలేక, సరైన వసతి లేక ఈ వృద్ధుడు వణుకుతూ కాలం వెళ్లదీస్తున్నాడు. కనీసం నడవలేని స్థితిలో ఉన్న ఇతనికి ఎవరూ లేకపోవడం చూసి స్థానికులు కన్నీరు పెడుతున్నారు. "ఒకప్పుడు కుటుంబంతో కళకళలాడిన ఈ జీవితం, నేడు ఇలా రోడ్డున పడటం చూస్తుంటే చాలా బాధగా ఉంది" అని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులకు, ఎమ్మెల్యేకు విన్నపందేవ్లా పరిస్థితిని గమనించిన కరెంటు ఆఫీస్ ఏరియా ప్రజలు, మీడియా మిత్రులు సామాజిక బాధ్యతతో స్పందించారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, మానవతా దృక్పథంతో అతనికి సాయం చేయాలని కోరుతున్నారు. దేవ్లాకు వెంటనే వికలాంగుల సర్టిఫికెట్ మంజూరు చేయాలి.వికలాంగుల కోటాలో అతనికి రావలసిన పెన్షన్ తక్షణమే అందేలా చూడాలి. ఉండటానికి ఆసరా కల్పించి, ప్రభుత్వం తరపున సంక్షేమ పథకాలుఅందజేయాలి.కనీసం నడవలేని ఈ అభాగ్యుడిని ప్రభుత్వం ఆదుకొని, అతని శేష జీవితానికి భరోసా కల్పించాలని ఏపలగడ్డ తండా ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఘనంగా సింగరేణి దినోత్సవ వేడుకలు

ఇల్లందు అర్బన్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:





సింగరేణి దినోత్సవ వేడుకలు ఇల్లందు ఏరియా లో మంగళవారం ఉదయం జియం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సింగరేణి వ్యవస్థాపకుడు డా.విలియం కింగ్ విగ్రహానికి జియం వి. కృష్ణయ్య పూలమాల వేసారు. అనంతరం సింగరేణి జెండాను ఆవిష్కరించారు. అలాగే సింగరేణి దినోత్సవం పురస్కరించుకుని కేక్ కట్ చేసినారు. ఈ సందర్భముగా జియం మాట్లాడుతూ హాజరైన జి.యం.ఆఫీస్ ఉద్యోగులకు అధికారులకు ఇల్లందు పట్టణ ప్రజలకు 137వ సింగరేణి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణికి పుట్టినిల్లు అయిన ఇల్లందులో ప్రతి సంవత్సరము సింగరేణి దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుతమని అదేవిధంగా ఇల్లందు ఏరియా కు నిర్దేసించిన ఉత్పత్తి ని సాధించాలని అన్నారు. ఇల్లందు ఏరియా అభివృద్ధికి సింగరేణి చేయుతనిస్తుందని పూర్వవైభవం కొరకు కృషి చేస్తానని అలాగే నూతన పుసపల్లి ఓ.సి త్వరలో ప్రారంభించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ సందర్భముగా సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా నృత్యాలయ బృందం చే వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించారు ఉత్తమ కార్మికులకు మరియు అధికారులను ఘనంగా సన్మానం. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి.యం. రామస్వామి, పి,ఓ కే.ఓ.సి. గోవిందా రావు, ఏరియా ఇంజనేర్ ఆఫీసర్ నరసింహా రాజు, సేఫ్టీ అధికారి సి.ఆర్. భాను ప్రసాద్ రావు, డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారాం, జే.కే.పి.ఓ జాకీర్ హుస్సేన్, డిజియం ఐ ఈ డి ప్రభాకర్, డీజీఎం (సివిల్) రవి కుమార్, డీజీఎం(యఫ్ ఏ) నాగలక్ష్మి ్మ, డి.వై.సి.యం.ఓ జి.వి.నరసింహా రావు, ఏరియా సర్వే అధికారి రామమూర్తి, ఏరియా సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షులు శివ ప్రసాద్, ప్రాతినిధ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ జె వెంకటేశ్వర్లు ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆలపాటికి ఉత్తమ రైతు పురస్కారం

*దమ్మపేట రూరల్ డిసెంబర్ 22 ప్రభాత వార్త :*

ఆయిల్ ఫెడ్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు, పామాయిల్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆలపాటి రామచంద్రకు మరో అవార్డు లభించింది. గతంలో హైదరాబాదులో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతులు మీదుగా రైతు నేస్తం అవార్డు అందుకున్నారు. ఆలపాటి రామచంద్ర ప్రసాద్ వ్యవసాయ రంగంలో చేసిన సేవలకు గాను ఉత్తమ రైతు అవార్డు వరించింది. వ్యవసాయ రంగంలో చేసిన సేవలను గుర్తిస్తూ కిసాన్ దివాస్ 2025 ఉత్తమ రైతు అవార్డును మంగళవారం కొత్తగూడెంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానం చేశారు. ఉత్తమ రైతు అవార్డు గ్రహీత ఆలపాటి రైతులకు చేసిన సేవలను గుర్తించి అవార్డును ప్రధానం చేసినందుకు సంతోషం వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగంలో రైతులకు తన అవసరమైన మేరకు సేవలు అందిస్తానని తెలిపారు. ఆలపాటి రామచంద్ర ప్రసాద్ అవార్డు అందుకోవడం పట్ల రైతులు, ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.






## విద్యా సదస్సు గోడపత్రిక ఆవిష్కరణ

*దమ్మపేట రూరల్ డిసెంబర్ 22 ప్రభాతవార్త :*

ఈనెల 28, 29 తేదీలలో జనగామలో జరిగే టీఎస్ యుటిఎఫ్ విద్యా సదస్సు గోడపత్రికను నాచారం కాంప్లెక్స్ ఉపాధ్యాయులు పి. జగపతి ఆవిష్కరించారు. యుటిఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సు విజయవంతం చేయాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి రమేష్ పిలుపునిచ్చారు. టీఎస్ యుపిఎఫ్ మండల కార్యదర్శులు విప్పర్తి సత్యనారాయణ, శ్రీరాములు సాయిబాబు మాట్లాడుతూ డిసెంబర్ 28 ఉదయం 9:30 గంటలకు జనగామ పట్టణంలో ఉపాధ్యాయులు ప్రదర్శన జరుగుతుందన్నారు.



అనంతరం జరిగే కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొంగినేటి శ్రీనివాస్ రెడ్డి, దానసరి సీతక్క, కొండ సురేఖ, పార్లమెంట్ సభ్యులు కిరణ్ కుమార్ రెడ్డి, కడియం కావ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రాజేశ్వర్ రెడ్డి, యశస్విని రెడ్డి ,ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. మధ్యాహ్నం జరిగే కార్యక్రమంలో పాఠశాల విద్యా డైరెక్టర్ నవీన్ నికోలాస్, ఎమ్మెల్సీలు శ్రీధర్ ఆచార్యులు మాజీ ఎమ్మెల్సీలు అరుగు బెల్లి నర్సిరెడ్డి, ప్రొఫెసర్ నాగేశ్వరరావు హాజరై నేటి విద్యారంగంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై భవిష్యత్తు కార్యాచరణ ప్రసంగాలు ఉంటాయని తెలియజేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ఉపాధ్యాయులు, సీనియర్ ఉపాధ్యాయులు మోహిని కుమారి, మరి యన్న, టి.నాగేశ్వరరావు, ప్రభాకర్ రావు, కృష్ణ, జల్లిపల్లి వెంకటేశ్వరరావు వెంకటేశ్వరరావు, ఎన్ఎఫ్ఎల్ హెచ్. ఎం. కమల, వెంగళరావు, వెంకటమ్మ, రామకృష్ణ, రవి, రామారావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు చెరువుల్లో 36వేల చేప పిల్లల విడుదల

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని మల్లాయిగూడెం పంచాయతీ పరిధిలో దిబ్బగూడెం, పండువారిగూడెం, కుండతోగు, మల్లాయిగూడెం గ్రామాలకు చెందిన చెరువులలో 36వేల చేపపిల్లలను చెరువుల్లో విడుదల చేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో బొచ్చ, శిలావతి రకాల చేప పిల్లలను సర్పంచ్ సంగం వెంకటమ్మ, ఉపసర్పంచ్ తుర్సం జ్యోతి హాజరై చేపపిల్లలను చెరువుల్లో వదిలడం జరిగింది. గ్రామంలోని చెరువులు దశాబ్దాలుగా గ్రామస్తులకు జీవనాధారంగా నిలుస్తున్నాయని, వాటిని సమర్థంగా వినియోగిస్తే ప్రతి కుటుంబానికి మేలు జరుగుతుందని ఆమె అన్నారు. గ్రామ పంచాయతీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి చెరువుల అభివృద్ధి, మత్స్యకారుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు కోలా లక్ష్మినారాయణ, రాంబాబు, మోడియం రవి, దుర్గారావు, తుర్సం శ్రీను, మంగరాజు, మల్లయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఆశాలకు పెండిరగ్ బిల్లులు చెల్లించాలి

*దమ్మపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త:*

ఆశా కార్యకర్తలకు పెండిరగ్‌లో ఉన్న లెప్రసీ, పల్స్ పోలియో, ఎలక్షన్ డబ్బులు వెంటనే చెల్లించాలని ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో పిహెచ్‌సి సెంటర్‌ల ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. దమ్మపేటతో పాటు మండలంలోని పట్వారిగూడెం ఆరోగ్య కేంద్రాలల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని వైద్యాధికారులకు అందజేశారు. ఈ సందర్బంగా ఆశా వర్కర్ యూనియన్ మండల నాయకురాలు శారద మాట్లాడుతూ ఆరోగ్యశాఖ అధికారులు లెప్రసీ సర్వే చేయమని ఆదేశిస్తున్నారు కానీ అదనపు పనికి అదనపు వేతనం అడిగితే మాత్రం డబ్బులు లేవని అంటున్నారని అదనపు డబ్బులు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆశాలను మోసం చేయాలని చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నేటికీ ఆశ వర్కర్‌లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనం నిర్ణయం చేయలేదని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు శ్రీలత, పద్మ, రజిని, కుమారి, నారాయణమ్మ పాల్గొన్నారు.




## ప్రభుత్వ పథకాలు అన్ని వర్గాలకు అందిస్తున్నాం

### సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే జారె

*దమ్మపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని వర్గాలకు అందిస్తున్నట్లు అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని అంకంపాలెంలో యూత్ కాంగ్రెస్ అద్యక్షులు కాక రమేష్ ఆహ్వానం మేరకు సెమీ క్రిస్మస్ వేడుకల్లో జారె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జారె కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జారె మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, త్యాగానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతీ మతాన్ని గౌరవిస్తూ అన్ని వర్గాల ప్రజలు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్ని వర్గాలకు అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.











## మా ఉపాధ్యాయుడు మాకే కావాలి

## విద్యార్థిని ,విద్యార్థులు పిల్లల తల్లిదండ్రులు డీఈవో కు వినతి

*దమ్మపేట రూరల్ డిసెంబర్ 22 ప్రభాతవార్త :*

బయాలజీ సార్ ను మా పాఠశాల నుంచి పంపించొద్దని దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పి ఎమ్ శ్రీ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. పదో తరగతి పిల్లలకు బయాలజీ పాఠాలు బోధిస్తున్న గౌతమ్ రమేష్ ను నాచారం పాఠశాలకు డిప్యూటేషన్ పై పంపించడాన్ని విద్యార్థుల తల్లి తండ్రులు వ్యతిరేకించారు. పరీక్షలు సమీపిస్తున్న ఈ సమయంలో సిలబస్ పూర్తి కాలేదని మధ్యలో





ఉపాధ్యాయుడిని పంపిస్తే తమ పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇదే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి ని డిప్యుటేషన్ పై పంపించడానికి ఉత్తర్వులు ఇవ్వడంతో పిల్లల ఆందోళన వ్యక్తం చేశారు. దీనితో వెనక్కి తగ్గి తిరిగి మరో ఉపాధ్యాయుడిని అక్కడ పంపించడం అన్యాయమన్నారు. తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని డిప్యుటేషన్ పై ఉపాధ్యాయుడి నీ పంపాలన్న ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఉషా రాణి నీ కోరారు. విషయాన్ని డిఈవో దృష్టికి తీసుకువెళ్లాలని వినతి పత్రాన్ని అందించారు. ఈ విషయమై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణిని వివరణ కోరగా పాఠశాలలో సుమారు 480 మంది పిల్లలు ఉన్నారని అందులో 10వ తరగతి చదువుకునే పిల్లలు 95 మంది ఉంటారని తెలుగు ,ఇంగ్లీష్, మూడు సెక్షన్లుగా విభజించి పిల్లలకు పాఠాలు బోధిస్తున్నామన్నారు. ఇక్కడ పని చేస్తున్న గౌతమ్ రమేష్ ను డిప్యూటేషన్ పై పంపించడం ద్వారా పదో తరగతి చదువుతున్న పిల్లలు సిలబస్ పూర్తికానందున చదువులో వెనకబడే ప్రమాదం ఉందన్నారు. నాచారం పాఠశాలలో కేవలం 90 మంది పిల్లలు మాత్రమే ఉన్నారని అక్కడ తగిన సిబ్బంది ఉన్న అదనంగా గౌతమ్ రమేష్ ని పంపించడం ఇబ్బందికరమన్నారు. పిల్లల భవిష్యత్తు దృష్ట్యా తల్లిదండ్రులు ఆందోళన చెంది డిప్యూటేషన్ ఉత్తర్వులను వెనకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు.డీఈవో దృష్టికి విద్యార్థులు తల్లిదండ్రులు ఇచ్చిన వినతి పత్రాన్ని అందిస్తానన్నారు. ఈ విషయమై ఎంఈఓ కె .లక్ష్మీ మ్మ వివరణ ఇస్తూ తనకేమీ తెలియదని ఉపాధ్యాయుడిని డిప్యూటేషన్ పై నాచారం డీఈవో పంపిస్తున్నారని తెలిపారు.

## వ్యవసాయ కళాశాలలో జాతీయ రైతుల దినోత్సవం

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:*

స్థానిక వ్యవసాయ కళాశాలలో మంగళవారం జాతీయ రైతుల దినోత్స వం(కిసాన్ దివాస్)ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు ఉత్తమ రైతులు పాల్గొనగా వారి అనుభవాలను విద్యార్థులకు వివరించారు. వ్యవసాయంలో లాభాలు సాధించాలంటే వ్యవసాయ, ఉద్యాన పంటల నుండి వచ్చే ఉత్పత్తులను స్వయంగా రిటైల్ మార్కెటింగ్ చేయాలని, విలువ ఆధారిత ఉత్పత్తుల ద్వారా వ్యవసాయం నిరంతరం లాభసాటిగా ఉంటుందన్నారు. సేంద్రీయ వ్యవసాయంలో పంట దిగుబడి తగ్గిన వాటిని విలువ ఆధారిత ఉత్పత్తులుగా అమ్మినప్పుడు అధిక లాభాలు పొందవచ్చని అన్నారు. భవిష్యత్ తరాల వారు వ్యవసాయంలో సాంకేతిక విజ్ఞానాన్ని బోధించి పట్టుదల కృషితో పాటు స్మార్ట్ వర్క్ నైపుణ్యం ఉంటేనే రాణించగలరని సూచించారు. వ్యవసాయం చేయడానికి వయసుతో పనిలేదని మన సంకల్పం, సరైన ఆలోచన, మార్కెట్‌ని ఆలోచించి పంటలు తదితర అంశాలను తెలుసుకోవాలని కరారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ హేమంత్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సైన్స్ ఫేర్ లో బురదరాఘవాపురం పాఠశాల విద్యార్థులు ప్రభంజనం.

*ఏన్కూరు,డిసెంబర్ 23, ప్రభాతవార్త :*

ఈనెల 20,21 తేదీలలో ఖమ్మంలో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫేర్ లో మండ ల పరిధిలోని బురదరాఘవాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లకు చెందిన విద్యార్థులు నాలుగు బహుమతులు సాధించి ప్రభంజనం సృష్టి ంచారు. 1. వ్యవసాయ రంగం అంశంలో..సీనియర్ విభాగంలో పూజల లక్షీ ్మ ప్రసన్న.. కందుకూరి యశ్వంత్ లు ప్రదర్శించిన ఎ బూన్ టు ఫార్మర్స్..కి ప్రథ మ బహుమతి లభించింది. ఈ



విద్యార్థులు 2026 జనవరి 7వ తేదీ నుండి 9 వ తేదీ వరకు కామారెడ్డిలో జరిగే రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేర్ కు ఎంపికైనారు. 2. వ్యవసాయ రంగంలో అను ఉప అంశం..జూనియర్ విభాగంలో తాళ్లూరి జ స్వంత్.. షేక్ అన్వర్లు ప్రదర్శించిన..స్నేక్ ఏవే సేఫ్టీ స్టిక్ ఫర్ ఫార్మర్స్ కి ద్వితీ య బహుమతులు సాధించారు. 3. గ్రీన్ ఎనర్జి అను ఉప అంశం..జూనియర్ విభాగంలో..బొర్రా జితేంద్ర రాధాకృష్ణ.. బూరుగు వికీలు ప్రదర్శించిన..స్మార్ట్ ఎనర్జి సేవింగ్ స్ట్రీట్ లైట్స్..కి ద్వితీయ బహుమతి లభించింది. 4. గణితము అను ఉప అంశం.. సీనియర్ విభాగంలో షేక్ సమ్రీన్.. నిమ్మటూరి జీవన్ లు ప్రదర్శించిన.. వి జువల్ డివైస్ ఫర్ ట్రిగ్నోమెట్రీస్ అండ్ హైట్ మెసర్ మెంట్.. కి ద్వితీయ బహుమతి లభించింది. 5. టీచర్ ఎగ్జిబిట్ లో..సాగి సుజాత జీవ శాస్త్ర ఉపాధ్యాయురాలు ప్రదర్శించిన టి.ఎల్.ఎమ్ ఇన్ సైన్స్ కు ద్వితీయ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన అభినందన సభలో బహుమతులు సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను.. గైడ్ టీచర్ సాగి సుజాతను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.నాగిరెడ్డి, మండల విద్యాశాఖ అధికారి వాసవి దేవి, పాఠశాల సిబ్బంది మ రియు విద్యా కమిటీ చైర్మన్ ప్రత్యేకంగా అభినందించారు.

## వితంతువులకు నిత్యవసర వస్తువులు పంపిణీ

*కారేపల్లి,డిసెంబర్ 23: ప్రభాతవార్త*

మండల పరిధిలోని మాదారంలో గల ప్రభు యేసు ప్రార్థన మందిరంలో మంగళవారం క్రైస్తవ పేద వితంతువులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. హైదరాబాదుకు చెందిన రాజు పుత్రఅరుణ దంపతుల వితరణగా క్రైస్తవుల పవిత్ర పండుగ అయిన క్రిస్టమస్ ను పురస్కరించుకొని చర్చి పాస్టర్ తన్నీరు పురుషోత్తం చౌదరి చేతుల మీదుగా పలువురు వితంతువులకు ఈ వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫాస్టర్ పురుషోత్తం చౌదరి మాట్లాడుతూ పేదలకు సహాయం, సేవా చేయడం వల్ల ఆధ్యాత్మిక వృద్ధి చెందుతారన్నారు. క్రీస్తు బోధనలతో పాటు ఆయన చూపించిన ప్రేమ, దయ, ఐకమత్యం శ్యామల సందేశాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీసిసి రాష్ట్ర నాయకులు తన్నీరు మధుసూదన్ రావు, క్రైస్తవ భక్తులు కరుణ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



## విప్పలమడక అభివృద్ధిలో భాగస్వామ్యులు అవుతాం టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు

*వైరా రూరల్ డిసెంబర్ 23, ( ప్రభాతవార్త )*

వైరా మండలంలోని విప్పలమడక గ్రామ అభివృద్ధిలో తమ సంఘం భాగస్వామవుతుందని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ ఖదీర్



ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యక్షుడు దువ్వాసాగర్ ఖమ్మం నగర కార్యదర్శి గరిడేపల్లి వెంకటేశ్వర్లుఅన్నారుమండలంలోని విప్పలమడక గ్రామపంచాయతీ ఎన్నికల్లో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఈసీ మెంబర్ మేడా సంపత్ సతీమణి మేడ హేమీమా చక్రపాణి సర్పంచ్ గా గెలుపొందారు. ఆమె నివాస గృహంలో సర్పంచ్ హేమీమా చక్రపాణి వైస్ సర్పంచి బూర్గుల లూర్దమ్మ లను టీ డబ్ల్యూ జే ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ గ్రామ పాలనలో నూతన వరవడిని సృష్టించాలని ఆకాంక్షి ంచారు. రాజకీయాలకు అతీతంగా ఆమె పనిచేయాలని కోరారు కార్యక్రమంలో విప్పల మడక గ్రామస్తులు పాల్గొన్నారు

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మహాత్మా గాంధీ పేరును కొనసాగించాలి

*వైరా టౌన్ డిసెంబర్ 23 (ప్రభాతవార్త)*

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ (పనికి ఆహార పథకం) పథకానికి మహాత్మా గాంధీ పేరుని తొలగించాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ఈ చర్యను నిరసిస్తూ భారతదేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన జాతిపిత మహాత్మా గాంధీ పేరును కొనసాగించాలని వైరా మండల ఆర్యవైశ్య సంఘం, పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..వైరా తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి తహసీల్దార్ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్, పట్టణ అధ్యక్షులు దారా వెంకటకృష్ణ రావు, ఖమ్మం జిల్లా ఆర్య వైశ్య మహాసభ మొదటి ఉపాధ్యక్షులు నూకల శ్రీనివారావు (వాసు), వాసవి కళ్యాణ మండపం అధ్యక్షులు డా. పెరుమాళ్ళ కృష్ణ మూర్తి, కొణతాలపల్లి వెంకట సుబ్బారావు, నూకల ప్రసాద రావు, సముద్రాల మురళీకృష్ణ, యండ్రపూడి శివ శంకర్, మిట్టపల్లి వినోద్ కుమార్, తెల్లాకుల సందీప్, వజినేపల్లి చక్రవర్తి, వజినేపల్లి రవి కుమార్, గజ్జల భాస్కర్, బోనగిరి సతీష్, కటకం శివ కృష్ణ, జెల్లా అవినాష్, ఖాజా కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.






## టీఎస్ యూటీ ఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సు..

### రాష్ట్ర విస్తృత సమావేశాలను జయప్రదం చేయండి

### టీఎస్ యూటీ ఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వరరావు.

*ఏన్కూరు,డిసెంబర్ 23, ప్రభాత వార్త :*

ఈనెల 28..29 తేదీలో జనగామలో జరిగే టీఎస్ యూటీ ఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సు..రాష్ట్ర విస్తృత సమావేశాలకు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హా జరై జయప్రదం చేయాలని టీఎస్ యూటీ ఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్.నాగే శ్వరరావు పిలుపు నిచ్చారు. మండల పరిధిలోని తిమ్మారావుపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఎస్ యూటీ ఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సు.. రాష్ట్ర విస్తృత సమావేశంలకు సంబంధించిన గోడ పత్రికలను మండల విద్యా శాఖాధికారి ఎన్.వి.ఎస్.వాసవి దేవి..గెజిటెడ్ హెడ్ మాస్టర్ బి.లక్ష్మా చేతుల మీదుగా



గోడ పత్రికలను(పోస్టర్స్) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి ఎన్.వి.ఎస్.వాసవి దేవి మాట్లాడుతూ..విద్యారంగ..ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేసే సంఘం టీఎస్ యూటీ ఎ ఫ్ అని ఆమె అన్నారు. మండల అధ్యక్షులు బాణోత్ రామ్ చంద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టీఎస్ యూటీ ఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వరరా వు మాట్లాడుతూ..డిసెంబర్ 28న ఉదయం 9:30 గంటలకు జనగామ పట్ట ణంలో ఉపాధ్యాయుల మహా ప్రదర్శన ఉంటుందని అనంతరం జరిగే ప్రారం భ సభలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..సీతక్క అనసూయ ద నసరి..కొండా సురేఖ..ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి..కడియం కావ్య.. ఎమ్మెల్యేలు రాజేశ్వర్ రెడ్డి..కడియం శ్రీహరి..యశస్వినీ రెడ్డి..జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్..సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు పాల్గొంటారని ఆ యన అన్నారు. మధ్యాహ్నం జరిగే విద్యా సదస్సుకు పాఠశాల డైరెక్టర్..నవీ న్ నికోలస్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని.. ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ మా డభూషి శ్రీధరాచార్యులు వక్తలుగా వివిధ అంశాలపై మాట్లాడుతారని ఆయ న అన్నారు. మరుసటిరోజు జరిగే రాష్ట్ర విస్తృత కమిటీ సమావేశంలో విద్యా రంగం పట్ల కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల వైఖరి..రాష్ట్రంలో విద్యారంగా పరిస్థితి.. ఉపాధ్యాయ సమస్యలను సమీక్షి ంచి తగిన కార్యాచరణను రూపొందించు కుంటామని అయన అన్నారు. జిల్లాలోని అన్ని మండలాల నుండి ఉపాధ్యా యులు అధిక సంఖ్యలో హాజరై రాష్ట్ర విద్యా సదస్సును జయప్రదం చేయాల ని ఉపాధ్యాయులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కా ర్య దర్శి మూడ్ పుల్లయ్య, ఉపాధ్యక్షులు కె.శ్రీదేవి, జె.పుల్లయ్య, కోశాధికారి న రసింహారావు, తిమ్మారావుపేట ఇన్ చార్జి ప్రధానోపాధ్యాయుడు డి.నరసింహా రావు, నాయకులు హీరాలాల్, వెంకటేశ్వర్లు, కుమారస్వామి, సునీత, సాజీదసో నా భాయ్ ఝాన్సీ , నరసింహారావు, రవికుమార్, వెంకట నరసయ్య, సరస్వతి, రమేష్, ఇసాక్, సింగ్యా, రవి, యం.నాగేశ్వరరావు, శంకర్ రావు, రాఘవరావు, హ రియా నాయక్, జె.నాగేశ్వరరావు, ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ అభివృద్ధి ప్రధాన లక్ష్యం

### పాత కమలాపురం సర్పంచ్ బాబురావు

*కారేపల్లి డిసెంబర్ 23 ప్రభాతవార్త*

పంచాయతీ అభివృద్ధి ప్రధాన లక్ష ్యంగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించడంతోపాటు పంచాయతీ అభివృద్ధికి పాటుపడతానని పాత కమలాపురం గ్రామ సర్పంచ్ తేజావత్ బాబురావు అన్నారు. సింగరేణి మండలం పాత కమలాపురం గ్రామపంచాయతీలు సోమవారం సర్పంచు వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారాన్ని పంచాయతీ కార్యదర్శి నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ



గ్రామ అభివృద్ధి లక్ష ్యంగా ఎజెండాగా పెట్టుకొని పని చేస్తానన్నారు .రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలతో కలిసి పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.. గ్రామ అభివృద్ధికి అందరి సహాయ సహకారాలు అవసరమన్నారు. పంచాయితీలో రహదారులపై వరద నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోతు శీను నాయక్ మాజీ ఎంపీటీసీ ధారావత్ పాండ్యా నాయక్ చాగంటి కోటయ్య కొత్త తిరుపతయ్య కట్ల శీను చాగంటి కోటయ్య గుగులోతు రాజేందర్ కే లక్షీ ్మనారాయణ కొత్త వెంకటేశ్వర్లు సాపాప రమేష్ కాటిన్ని రామారావు తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి జేవీఆర్ ఓపెన్ మైన్‌ను పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి..

**- మైన్ లోపల గంటకు పైగా విస్తృతంగా పరిశీలించిన బట్టి..**

సత్తుపల్లి డిసెంబర్ 23 ప్రభాతవార్త:



సత్తుపల్లి సింగరేణి ఏరియాలోనిజలగం వెంగళరావు ఓపెన్ మైన్ ను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద, ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్క, అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. మొదట వ్యూ పాయింట్ నుంచి మైన్ పరిశీలించిన డిప్యూటీ సీఎం తదుపరి మైన్ లోపలికి వెళ్లారు. ఓపెన్ మైన్ ను ఎలా ప్రారంభిస్తారు, ఎన్ని పొరలు ఉన్నాయి, మైన్ లో బొగ్గు ఎలా తీస్తారు, ఏ రకమైన బొగ్గు ప్రస్తుతం ఇక్కడ లభిస్తుంది, తీసిన బొగ్గును ఎలా బయటికి పంపిస్తారు, 24 గంటల పాటు మైన్ పనిచేస్తున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరా కి సంబంధించి సౌకర్యాలు ఎలా ఉన్నాయి తదితర విషయాలను డిప్యూటీ సీఎం సింగరేణి అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొత్తం వాహనాలు ఎన్ని వినియోగిస్తున్నారు, శాశ్వత సిబ్బంది, కాంట్రాక్టు సిబ్బంది ఎంతమంది ఉన్నారు .వారి వేతనాల చెల్లింపు ఏ లెక్కల్లో చేస్తారు అనే విషయాలను డిప్యూటీ సీఎం సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం



మైన్ లో ఉత్పత్తి అవుతున్న బొగ్గుకు మార్కెట్లో ఏ ధర పలుకుతుంది, బొగ్గు తీసే క్రమంలో రవాణా నేపథ్యంలో ఎలాంటి రక్షణ చర్యలు చేపడుతున్నారు వంటి విషయాలు అడిగి తెలుసుకున్నారు. మైన్ నుంచి బయటికి వచ్చిన తర్వాత నేరుగా కోల్ డిస్పాచ్ సెంటర్ కు వెళ్లి అక్కడి నుంచి బొగ్గు ఎలా బయటికి వెళ్తుంది ఏ ఏ ప్రాంతాలకు వెళ్తుంది తదితర వివరాలను డిప్యూటీ సీఎం అధికారులను అడిగి తెలుసుకున్నారు. డిప్యూటీ సీఎం వెంట వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సిఎండి కృష్ణ భాస్కర్, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, సింగరేణి జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్, జే వి ఆర్ ప్రాజెక్ట్ అధికారి ఎన్వీఆర్ ప్రహ్లాద్ ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, తదితరులు పాల్గొన్నారు.






# కార్మికుల సమక్షంలోనే సింగరేణి డే ఉత్సవాల జరగాలి: ఏఐటీయూసీ

సత్తుపల్లి డిసెంబర్ 23 ప్రభాతవార్త :



సింగరేణి డే ఉత్సవాలను జీఎం ఆఫీసులకే పరిమితం కాకుండా గతంలో లాగే సింగరేణి డే ఉత్సవాలను కార్మికుల సమక్షంలో నిర్వహించాలని సత్తుపల్లి ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుధాకర్ సమక్షంలో జే వి ఆర్ ఓసీలో, కిష్టారం ఓసి లో, జేవీఆర్ సి హెచ్ పి లో కార్మికులు పెద్ద సంఖ్యలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సత్తుపల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ దారా భీమయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ సూర్యప్రకాష్ ,బ్రాంచి జాయింట్ సెక్రెటరీ భరణి, జెవిఆర్ ఓసి ఫిట్ సెక్రెటరీ నరసింహా రావు , కిస్టారం ఓసి ఫిట్ సెక్రెటరీ కిషోర్ కుమార్ జేవియర్ సిహెచ్ పి ఫిట్ సెక్రటరీ ప్రసాదు, తో పాటు బ్రాంచ్ నాయకులు బుగ్గ సుధాకర్, మధు కుమార్, యాకూబ్ పాషా, బాలసుబ్రమణ్యం, ఉపేంద్ర చారి ,నరేందర్ , కంచె శ్రీను, అశోక్, భరత్ శీను, క్రాంతి కుమార్, వినయ్ కుమార్, సామంత్, వెంకటరమణ తిరుపతి, సుశీల్ కుమార్, అజయ్ తదితర నాయకులు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అధికార, ప్రతిపక్ష పార్టీలకు గట్టి పోటీ...

**- పంచాయతీ ఎన్నికల్లో కమలం అభ్యర్థికి భారీ ఓటింగ్..**

**- సర్వారం పంచాయతీలో బిజెపి అభ్యర్థికి 860 ఓట్లు...**

**- ప్రజల మనస్సు గెలుచుకున్న భూక్యా వాణి రాజేష్**

కొత్తగూడెం, డిసెంబర్ 23 ప్రభాతవార్త:



ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో పువ్వు గుర్తు పార్టీ భారీ ప్రజల మనస్సులో చోటు దక్కించుకుంది. జిల్లా వ్యాప్తంగా 471 పంచాయతీలు ఉండగా రెండు పంచాయతీలు మినహా 469 పంచాయతీలకు మూడు విడతల్లో ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు నిర్వహించింది. జిల్లావ్యాప్తంగా పరిశీలిస్తే కాంగ్రెస్, టిఆర్ఎస్, సిపిఐ, న్యూ డెమోక్రసీ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందారు. అయితే తొలిసారిగా పంచాయతీ ఎన్నికల్లో బిజెపి పార్టీ తరఫున పోటీ చేసి అధికార ప్రతిపక్ష పార్టీలకు గట్టి పోటీగా నిలబడి, భారీ ఓటింగ్ ను సర్వారం పంచాయతీలో అభ్యర్థి భూక్యా వాణి రాజేష్ సాధించి జిల్లాలో సంచలనం సృష్టించారు. ఇప్పటివరకు జరిగిన ఎటువంటి ఎన్నికల్లోనైనా అపోజిషన్ పార్టీ కానీ అధికార పార్టీ కానీ ఇంత భారీ ఎత్తున ఓటింగ్ రాలేదని ప్రతి ఒక్కరు చెప్తున్నారు. అసలు బిజెపి పార్టీ జిల్లాలో అంత పట్టు లేకపోయినా కానీ తమ మంచితనం సేవా గుణాన్ని చూసి ప్రజలు ఆదరించి కమలంపాటికి అందలం ఎక్కించారని పలువురు చెప్పుకుంటున్నారు.

**- అధికార, ప్రతిపక్షాలకు గట్టి పోటీ...**

ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మండలం మేజర్ గ్రామపంచాయతీ అయిన సర్వారంలో పంచాయతీ ప్రజలు విలక్షణమైన తీర్పు ఇచ్చారు. అధికార ప్రతిపక్ష పార్టీల నుంచి అభ్యర్థులు బరిలో ఉన్నా కానీ అందర్నీ కాదని భారతీయ జనతా పార్టీ తరఫున పోటీ చేసిన భూక్య వాణి రాజేష్ ను మంచి ఓటుబ్యాంకు ను ప్రజలు కట్టబెట్టారు. ఇప్పటివరకు జరిగిన ఏ ఎన్నికలలో కూడా అపోజిషన్ విన్నింగ్ పార్టీలకు ఇంత భారీ ఓటింగ్ రాలేదంటూ చరిత్రలో ఇది మొదటిసారి అంటూ 860 ఓట్లతో భూక్య వాణి రాజేష్ చరిత్ర సృష్టించారని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. అసలు బిజెపి పార్టీ ఉందా బరిలో ఉన్న గాని ఎవరు ఓట్లు వేసి గెలిపిస్తారులే అని అనుకున్న వారి అంచనాలను సైతం తారుమారు చేస్తూ అందరికీ గట్టి పోటీని ఇచ్చారంటూ పలువురు చెప్పుకుంటున్నారు. కాంగ్రెస్, సిపిఐ, టిఆర్ఎస్ బలపరిచినటువంటి అభ్యర్థి భూక్య సునీత రాంబాబు 220 ఓట్లతో గెలుపొందడం జరిగింది. కేవలం వాణి నామినేషన్ ఉండడం వల్లనే ఈసారి గ్రామపంచాయతీలో ఎలక్షన్లో జరగడం జరిగింది. తమను ఆదానికి విశ్వ ప్రయత్నాలు చేసినప్పటికీ కేవలం ప్రజల తీర్పు గౌరవించాలని ఉద్దేశంతో ఎలక్షన్ కు వెళ్లి ఓటింగ్ వేయించడం జరిగింది.

**- బీజేపీ మండల అధ్యక్షుడిగా ఎదిగిన భూక్యా రాజేష్..**

భూక్యా రాజేష్ 2015 సంవత్సరంలో భారతీయ జనతా పార్టీలో జాయిన్ అయి పోలింగ్ బూత్ అధ్యక్షుడు నుంచి అంచలంచలుగా సుజాతనగర్ మండల అధ్యక్షులుగా రెండుసార్లు ఎన్నిక కావడం జరిగింది. అదేవిధంగా రెండు పార్లమెంటు రెండు అసెంబ్లీ, రెండు ఎమ్మెల్సీ ఎలక్షన్లో భారతీయ జనతా పార్టీ తరఫున క్యాంపెయిన్ చేసి తన వంతు బాధ్యత నిర్వర్తించడం జరిగింది. కుటుంబ సభ్యులు అండదండలు లేకపోయినా పార్టీ నాయకులు సహకరించకపోయినా నమ్మిన సిద్ధాంతం కోసం మోడీ నాయకత్వంలో పనిచేయాలని ఒక ఆశయంతో దృఢమైన సంకల్పంతో ఇప్పటివరకు పని చేస్తూ వచ్చాను కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడంలో 100 శాతం కష్టపడడం వలన తన కష్టానికి సర్వారం గ్రామ ప్రజలు ఒక యువకుడికి అవకాశం ఇవ్వాలని ఉద్దేశంతో ఇంతటి భారీ ఓటింగ్ ఇవ్వడం జరిగింది.

**- ఓటు వేసిన ప్రతిఒక్కరికి రుణపడి ఉంటాను...**

గతంలో జరిగినటువంటి ఎంపిటిసి ఎలక్షన్లో కేవలం 30 ఓట్లతో పోటీలో నిల్చున్న తనకు తమ పంచాయతీ నుంచి 860 ఓట్లు సాధించడం ఎంతో గర్వంగా ఆనందంగా ఉంది. ఈ ఎన్నికల్లో తమకు ఓటు వేసిన ప్రతిఒక్కరికి ఆయన రుణపడి ఉంటానని చెప్పారు. ఈ ఎన్నికలతో ప్రజల్లో తమకు ఎలాంటి అభిప్రాయం ఉందో తెలుస్తొందని చెప్పారు.

# అన్ని మైన్స్ , డిపార్ట్మెంట్స్ నందు సింగరేణి "డే" ను బహిష్కరించిన ఎఐటియుసి

కొత్తగూడెం, డిసెంబర్ 23 ప్రభాతవార్త:

సింగరేణి దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మంగా నిర్వహించే వేడుకను, నామమాత్రంగా నాలుగు గోడలకు మాత్రమే పరిమితం చేయడాన్ని నిరసిస్తూ కొత్తగూడెం ఏరియా లో అన్ని మైన్స్ , డిపార్మెంట్స్ నందు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని బహిష్కరించిన గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి, సింగరేణి డే వేడుకల పట్ల ఆర్థిక ఆంక్షలు విధిస్తూ నిధులు కుదించి, వేడుకలు ఘనంగా నిర్వహించకుండా జీ ఎం ఆఫీస్ వరకే పరిమితం చేయడం పట్ల ఆగ్రహించారు. కార్మికులను,కార్మిక కుటుంబాలను అవమానపరిచిన సింగరేణి యాజమాన్యంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 136 సంవత్సరాల చరిత్రకలిగిన సింగరేణిని పరిమిత స్థాయిలో వేడుకలు గతంలో ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించ గా, ఈసారి పరిమిత స్థాయిలో జరపడం. నిధులను సైతం భారీగా తగ్గించడం, జీఎం కార్యాలయాల్లోనే వేడుకలు నిర్వహించడంపై కార్మిక కుటుంబాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గతం నుంచి వస్తున్న సంప్రదాయాలకు విలువ తగ్గించిందని,కార్మికుల కార్మిక కుటుంబాలను అవమానించడంపై గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి మండిపడ్డారు.కార్యక్రమంలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వి. మల్లికార్జున్ రావు,సహాయ కార్యదర్శి గట్టయ్య, ఆఫీస్ బ్యారర్స్ సందబోయిన శ్రీనివాస్, ఎస్ నాగేశ్వరరావు, హీరాలాల్, గుమ్మడి వీరయ్య,నాయకులు, రాజపూడి సంబమూర్తి, మధుకృష్ణ ఎం ఆర్ కె ప్రసాద్,కమల్, మెంగెన్ రవి, సురేందర్, మురళి, వినయ్, లిఖిత్, అవినాష్, రాజేంద్ర రాజేష్, నాగరాజు, భుక్య రమేష్, సాయిపవన్, అప్పారావు,ఆకుల శ్రీనివాస్, జడల ప్రకాశ్, రాంచందర్,తాతిదారులు పాల్గొన్నారు.



# సెమీ క్రిస్మస్ వేడుకలు

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 23:

మణుగూరు పట్టణంలోని బ్రైట్ మైండ్స్ ప్లే స్కూల్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రాంబాబు విద్యార్థులకు శాంతి, కరుణలకు ప్రతీక క్రీస్తు అన్నారు. క్రీస్తు ప్రాముఖ్యతను, క్రిస్మస్ పండుగ ఔన్నత్యాన్ని వివరించారు. అనంతరం చిన్నారులు వేసిన వేషధారణలు ఆకట్టుకుంది. కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ప్రిన్సిపాల్ రమాదేవి, గ్రీష్మ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత నట్టల నివారణ కార్యక్రమాన్ని ప్రారంభించిన నూతన సర్పంచ్ లు అజ్మీర బుల్లి, అజ్మీర ద్వాలి

కామేపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త:



ఉచిత నట్టల నివారణ కార్యక్రమాన్ని నూతన సర్పంచ్ లు అజ్మీర బుల్లి, అజ్మీర ద్వాలి, మండల పశువైద్యాధికారి డాక్టర్ జి.నాగులు మంగళవారం ప్రారంభించారు. ఈనెల 31 వరకు మండల పరిధిలోని గ్రామాల్లో గొర్రెలు, మేకలకు నటల నివార ణ మందు పంపిణీ కార్యక్రమం జరుగు తుందన్నారు. తొలి రోజు గోపాలపురం, కొర్ర తండా, రామకృష్ణాపురం, కామేపల్లి గ్రా మాలలో మేకలు, గొర్రెలకు ఉచితంగా న ట్టల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రాంబాబు, శిరీష, వంశీ, ధర్మ, జానీ పాల్గొ న్నారు.

## నేడు కొత్త లింగాలలో క్రిస్మస్ వేడుకలు

**హాజరుకానున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య తాసిల్దార్ సిహెచ్ సుధాకర్**

కామేపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో బుధవారం మధ్యాహ్నం 12.30 గంటలకు క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ మంగళవారం తెలిపారు. వేడుకలను పు రస్కరించుకొని క్రిస్మస్ కేకు కటింగ్, ప్రత్యేక ప్రార్థన, క్రిస్మస్ విందు చర్చి పాస్టర్ ల ఆధ్వర్యంలో నిర్వహించటం జరుగుతుందన్నారు. పాస్టర్లు, క్రైస్తవ సోదరులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## జర్నలిస్ట్ మేడ సంపత్ సతీమణి సర్పంచ్ హెమీయ ను సన్మానించిన జర్నలిస్టులు

వైరా టౌన్ డిసెంబర్ 23 (ప్రభాతవార్త)



వైరా మండలం విప్పలమడక సర్పంచ్ గా విజయం సాధించిన జర్నలిస్ట్ మేడా సంపత్ సతీమణి మేడ హేమియ చక్రపాణి సంపత్ ను మంగళవారం వైరాలోని పలువురు జర్నలిస్టులు సంపత్ నివాసం నందు కలిసి శుభాకాంక్షలు చెప్పడంతో పాటు సంపత్ హేమీయ చక్రపాణి దంపతులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జర్నలిస్ట్ కుటుంబంలో తోటి జర్నలిస్ట్ సతీమణి గ్రామ సర్పంచ్ గా గెలవడం ఎంతో ఆనందమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పారుపల్లి కృష్ణారావు, మేడ సూర్యప్రసాద్, సూతకాని ప్రేమ్ చంద్ ,పులి క్రిష్ణర్జున్ రావు, మెరుగు కృష్ణ, సత్తెనపల్లి లక్ష్మాచారి, ఆది శ్రీకాంత్, చింతల వసంతరావు, సూతకాని శ్రీకాంత్, నల్లమోతు శ్రీనివాసరావు, ధర్మపురి రవితేజ ,వెన్నపుస వీరారెడ్డి, గుండ్ల ప్రశాంత్, మామిళ్ళపల్లి విజయ్, సూతకాని శ్రీకాంత్ ,రుద్రాక్ష చారి, మోదుగు వినోద్ ,పమ్మి రాజు ,గొల్లమండల బాబు, సత్తెనపల్లి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యానికి గురైన బోటితండా సర్పంచ్ మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలింపు

కారేపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త :

సింగరేణి మండలం బోటి తండా గ్రామ సర్పంచిగా ఎన్నికైన స్వతంత్ర అభ్యర్థి భూక్య తులసీరామ్ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత సాయంకాలం తీవ్ర అనారోగ్యానికి గురి కావడంతో కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మూడవ దఫ్ఫా ఎన్నికల్లో ఎన్నికల్లో సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం పంచాయతీ సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తీవ్ర అస్వస్థకు గురయ్యారు. కుటుంబ సభ్యులు వైద్యం కోసం ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు . మెదడు లో పక్షవాతం రావడంతో కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే సర్పంచ్ ఆయురారోగ్యాలతో ఇంటికి తరలి రావాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## క్రిస్మస్ వేడుకలను విజయవంతం చేయండి

**మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి**

కామేపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త:;;

కామేపల్లి మండలం కొత్త లింగాల ధన లక్ష్మి ఫంక్షన్ హాల్ లో బుధవారం మధ్యా హ్నం 12:30 గంటలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం



ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రిస్మ స్ వేడుకలలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిథులుగా పాల్గొంటా రని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి మంగళవారం తెలిపారు .మండల కాంగ్రెస్ నాయకులు ,గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్య క్షులు, నూతన సర్పంచులు, ఉప సర్పంచు లు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నా యకురాలు, అన్ని గ్రామాలలోని పాస్టర్లు, క్రైస్తవులు పాల్గొని ఈ వేడుకలను విజయ వంతం చేయాలని ఆయన కోరారు.

## విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి

**నెమలిపురి సర్పంచ్ భూక్య బలరాం**

కామేపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త:

బడి వయసు పిల్లలందరూ ప్రభుత్వ పాఠ శాలలో చేరి ప్రభుత్వం అందించే సౌకర్యా లను వినియోగించుకొని విద్యను అభ్య సించాలని కామేపల్లి మండలం నెమలి పురి సర్పంచ్ భూక్య బలరాం అన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. సర్పంచ్ గా ఎన్నికై ప్రమాణ స్వీ కారం చేసిన తర్వాత మొట్టమొదటి సారి పాఠశాలను, అంగన్వాడి కేంద్రాలను సం దర్శించిన సందర్భంగా



ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు సర్పంచ్ ను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా మాట్లాడు తూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన, నా ణ్యమైన విద్య బోధన జరుగుతుందని, ప్రభుత్వం అనేక పథకాలను విద్యార్థుల కోసం అమలు పరుస్తుందని తెలిపారు. వ ం ద.ా య వ ా ౖ బ. ో జ న కార్యక్రమం, పాఠశాల పరిసరాల, పాఠశాల పనితీరును పరిశీలిం చి ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు గుడిపూడి శ్రీనివాసరావు, ఉపా ధ్యాయులు ఎన్.వెంకన్న, ఏ.రాము, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జి.బుజ్జి, అంగ న్వాడి టీచర్లు పద్మావతి ,కవిత, కళావతి , వార్డు మెంబర్లు బి.సుజాత పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దడమే లక్ష్యం...

**సర్పంచ్ పూనాటి బాబురావు**

కొణిజర్ల డిసెంబర్ 23 ప్రభాత వార్త :

మండల పరిధిలో గల చిన్నమునగాల గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దడమే లక్ష్యమని స్థానిక సర్పంచ్ పూనాటి బాబురావు ఉద్ఘాటించారు. మంగళవారం నాడు స్థానిక చిన్నమునగాల గ్రామ సర్పంచ్ పూనాటి బాబురావు పంచాయతీ కార్యాలయంలో స్థానిక సమస్యలపై ద్రుష్టి సారించి పంచాయతీ సిబ్బందికి దిశా నిర్దేశం చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు గత రెండు సంవత్స రాలుగా సర్పంచులు లేక స్పెషలాఫీసర్ల పాలన కొనసాగినా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి పంచాయతీలకు రావాల్సి న నిధులు రాకపోవడంతో గ్రామ పంచాయతీల్లో ఎక్కడ పనులు అక్కడే పేరుకుపోయిన దుస్థితి కనపడుతుందని, పెండింగ్లో ఉన్న పనులు అన్నింటినీ ఓ ప్రణాళిక బద్దంగా (రోడ్ మ్యాప్) వేసుకొని, సిబ్బందిని సమాన్వయపర్చుకుంటూ ముందుకు సాగుతూ ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని, స్థానికంగా ప్రజలు



ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాదికారులు లేక అవసరమైతే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. నాపై నమ్మకం ఉంచి అత్యధిక మెజార్టీతో సర్పంచిగా గెలిపించిన నా గ్రామ ప్రజలకు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపినారు.




## గ్రామ అభివృద్దే ప్రధాన ఎజెండా: గడిపూడి వెంకట నారాయతాళ్ల

**చెరువు గ్రామ ప్రజలకు రుణపడి ఉంటా...**

**సర్పంచ్ బాధ్యతలు చేపట్టిన గడిపూడి వెంకట నారాయణ.**

తిరుమలాయపాలెం, డిసెంబర్ 23(ప్రభాతవార్త)

గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చదిద్దడమే తన ప్రధాన ఎజెండా అని తాళ్లచెరువు గ్రామ సర్పంచ్ గడిపూడి వెంకట నారాయణ అన్నారు. సోమవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో గ్రామ



సర్పంచ్ గడిపూడి వెంకట నారాయణ తోపాటు పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తనపై నమ్మకం ఉంచి, ఓటు వేసి గెలిపించిన తాళ్లచెరువు గ్రామ పంచాయతీ ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని పాలకవర్గ సభ్యులతో కలిసి నెరవేరుస్తామని అన్నారు. తాళ్లచెరువు గ్రామ పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని, మౌలిక సదుపాయాల కల్పన, తాగునీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామ సమస్యల పరిష్కారం కోసం ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అరులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జోగుపర్తి వెంకటేశ్వర్లు, వాలూరి దామోదర్, జి వెంకటేశ్వర్లు, గడిపూడి ప్రవీణ్, రవి, మానుకొండ రాజా, బి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలు, మేకల పెంపకందారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

**పశువైద్యాధికారి డాక్టర్ సాహిత్య వెల్లడి**

నేలకొండపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త:

గొర్రెలు, మేకల పెంపంకదారులు మూగ జీవాల పెంపకంలో ప్రత్యేకంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెరువుమాధారం పశు వైద్యాధికారి డాక్టర్ సాహిత్య వెల్లడించారు. మంగళవారం అప్పలనరసింహాపురం గ్రామం నందు ఉచిత నట్టల నివారణ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాహిత్య మాట్లాడుతూ పెంపకందారులు ఆర్థిక స్వాలంభన సాధించేందుకు మూగ జీవాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలని చెప్పారు. ప్రభుత్వం పెంపకందారులకు అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. సీజన్ లో ఎలాంటి వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతీ రైతు గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందును త్రాగించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అప్పల నరసింహపురం గ్రామ సర్పంచ్ మన్నె రాజశ్రీ, మాజీ సర్పంచ్ మన్నె నగేష్. ఎత్తిపోతుల పథకం చైర్మన్ యలగాల భూషయ్య, జెవీవో రామారావు, గోపాలమిత్రలు బోయపాటి నారాయణరావు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి జిఎం కార్యాలయాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం

**సత్తుపల్లి డిసెంబర్ 23 ప్రభావతవార్త**

సత్తుపల్లి సింగరేణి ఏరియాగా ఏర్పడిన తర్వాత నూతనంగా నిర్మించిన జనరల్ మేనేజర్ కార్యాలయ భవనాన్ని ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు. సత్తుపల్లి కిష్టారం గ్రామాల సమీపంలో జేవిఆర్ఓసి వద్ద మూడు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయాన్ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంగళవారం ప్రారంభించారు. జిఎం కార్యాలయ భవన నిర్మల పనులు గత మూడు ఏళ్ల క్రితం పనులు ప్రారంభించినప్పటికీ నిర్మాణ పనులు ఎట్టకేలకు పూర్తిచేసుకుని నేడు ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగింది. సత్తుపల్లి కొత్తగా సింగరేణి ఏరియాగా ఏర్పాటు కావడం, కొత్తగా జనరల్ మేనేజర్ను నియమించటం, జిఎం కార్యాలయ భవనం, పనులు యాగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ సంబంధిత అధికారులతో వెంటపడి పూర్తి



చేయించడం జరిగింది. ఈ జిఎం కార్యాలయం ప్రారంభించడంతో సత్తుపల్లి ఏరియాలో పనిచేసే సింగరేణి ఉద్యోగులు, కార్మికులకు, పరిసర ప్రాంతాల్లోని వివిధ వర్గాలకు చెందిన ప్రజలు కు ఈ జిఎం కార్యాలయానికి వెళ్లి పనులు త్వరితగతిన పూర్తి చేసుకోవడానికి ఈ కార్యాలయం ఎంతో ఉపయోగపడుతుంది . కార్యాలయం ఇక్కడ లేకపోవడం వల్లగతంలో ఉద్యోగస్తులు కార్మికులు ఏ సమస్య వచ్చినా 60 కిలోమీటర్ల దూరం అయినా కొత్తగూడెం జిఎం కార్యాలయానికి నానా అవస్థలు పడుకుంటా ఎల్లాల్సి వచ్చేది, ఇప్పుడు ఈ కార్యాలయం ఏర్పాటు చేయటంతో అధికారులకు కార్మికులకు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. అనంతరం జె వి ఆర్ ఓపెన్ కాస్ట్ విస్తరణ రెండు ఓసిని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, సిఎండి కృష్ణ భాస్కర్ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, సింగరేణి సిఎండి కృష్ణ భాస్కర్, రాష్ట్ర గెడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దురిశెట్టిఅనుదీప్, ఖమ్మం సిపి సునీల్ దత్, కిష్టారం గ్రామ సర్పంచ్ నరుకుల్ల రాజేశ్వరి అప్పారావు, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ , కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ ,సింగరేణి జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్, ఏజీఎం సివిల్ సిహెచ్ రామకృష్ణ, సత్తుపల్లి కిష్టారం జి.కే.ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్లు ఎన్వీఆర్ ప్రహ్లాద్, సునీల్ వర్మ, ఎంవి నరసింహారావు, సివిల్ ఎస్సీ రవికుమార్, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్, ఏఐటీయూసీ నాయకులు ఎస్ సుధాకర్, ధారా భీమయ్య, నరసింహారావు, ఐఎన్టీయూసీ నాయకులు క్రాంతి కుమార్, రామారావు, గుర్తింపు కార్మిక సంగం, ప్రాతినిధ్యం సంఘం, యూనియన్ నాయకులు,అధికారులు అనధికారులు హాజరైనవారిలో ఉన్నారు.



## నరసింహ స్వామి అవతారంలో పర్ణశాల రామయ్య

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త**

ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని అధ్యయనోత్సవాల్లో భాగంగా దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారు మంగళవారం నరసింహస్వామి వారి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు నరసింహ అవతారంలో దర్శనమిచ్చిన రామయ్యను పర్ణశాలకు వచ్చిన పలువురు యాత్రికులు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు పర్ణశాల దేవాలయంలో వేద పారాయణం హరికథా కాలక్షేపం సాయంత్రం స్వామివారికి తిరువీధి సేవను నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలువురు ఆలయ సిబ్బంది ఆలయ వేద పండితులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# సమిష్టి కృషితో బొగ్గు ఉత్పత్తి చేయాలి

**మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

**మణుగూరు ఏరియాలో ఘనంగా సింగరేణి దినోత్సవ వేడుకలు**

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్23:**

సింగరేణి దినోత్సవం వేడుకల ను మణుగూరు ఏరియా జిఎం కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ హాజరై సింగరేణి పతకాన్ని ఎగురవేసిన అనంతరం అందరికీ సింగరేణి దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో పురోభివృద్ధిని సాధిస్తున్న మన సింగరేణి సంస్థ ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరిస్తూ, విద్యుత్ ఉత్పాదక రంగంలోనూ సత్తా చాటుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్వహిస్తున్న బొగ్గు గనుల వేలం పాటలో పాల్గొ నడానికి సన్నాహాలు చేస్తున్నా యని, అందులో భాగంగా పికేఓసి2 ఎక్స్ టెన్షన్ మైన్ ను వేలంపాటలో పాల్గొనడానికి సింగరేణి యాజమాన్యం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఒరిస్సా రాష్ట్రంలోని నైని ఉపరితల గని నందు ఉత్పత్తి ప్రారంభించడం జరిగిందని అ న్నారు. అలాగే అక్కడ కూడా జీయోథర్మల్ ఉత్పత్తి కేంద్రం స్థాపనకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు, కార్మిక సంక్షేమానికి సింగరేణి పెద్ద పీట వేసిందన్నారు. గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని, గైర్హాజరు సంస్థ పురోభివృద్ధికి అవరోధమన్నారు. విధులకు సక్రమంగా హాజరవ్వలని సూచించారు. సింగరేణి వివిధ రంగాలలో విస్తరించబడుట ఎంతో అభినందనీయమన్నారు. అందరం సమిష్టి కృషితో పని చేసి సంస్థ పురోభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. సిఎస్ఆర్ నిధులతో మణుగూరు ప్రాంత పురోభివృద్ధికి పాటుపడుతూ ఈ సంవత్సరం సిఎస్ఆర్ నిధులతో ఇటీవల




సింగరేణి పరిసర ప్రాంతాల ప్రభుత్వ పాఠశాలలకు, కళాశాలలకు 42 లక్షల రూపాయిలతో ఫర్నిచర్ ను సిఎస్ఆర్ నిధులతో ఇవ్వడం జరిగిందన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మణుగూరు ఏరియాలో ఇప్పటివరకు 1389 హెక్టార్లలో 5 కోట్ల 80 లక్షల రూపాయిలు ఖర్చు చేసి సుమారుగా 31 లక్షల 02 వేల 582 మొక్కలను నాటడం జరిగిందన్నారు. కట్టు వాగు, మెట్టు వాగు పూడిక తీత పనుల కొరకు 83.25 లక్షల రూపాయిలు సిఎస్ఆర్ నిధులు క్రింద మంజూరీ చేసి వాటి పనులు పూర్తి చేయడమైనదని తెలిపారు. సమితిసింగారం చెరువు, పొడపాత్రాల చెరువు, తిర్లపురం, ఎర్ర లక్ష్మయ్య కుంట, బెస్తగూడెం చెరువుల పూడిక తీతకు 113 లక్షల రూపాయిలు నిధులు సిఎస్ఆర్ కింద మంజూరు చేయడం జరిగిందన్నారు. నీరు నిల్వల కోసం పివి కాలనీ, బంగ్లాస్ ఏరియాలలో 5 ప్రదేశాలలో రూ. 41.30 లక్షలతో చెరువుల తవ్వకం పనులు పూర్తి చేయడమైనదన్నారు. కోడి పుంజుల వాగు పూడిక తీత కొరకు 54.70 లక్షల రూపాయిల నిధులు సిఎస్ఆర్ కింద మంజూరు చేసి పనులు పూర్తి చేయడమైనదన్నారు. మణుగూరు పట్టణంలో నేతాజీ సుబాష్ చంద్ర బోస్ స్టేడియం కాంపౌండ్ వాల్ నిర్మాణము కొరకు ఓపెన్ జిమ్ కొరకు 24.64 లక్షల రూపాయిలు సిఎస్ఆర్ కింద మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ పనులు త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందన్నారు. 2025 26 సంవత్సరమునకు ఏరియాకు నిర్దేశించిన 114.90 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం సాధించుటకు మన మణుగూరు ఏరియా ఉద్యోగులందరూ సమిష్టి కృషితో, యూనియన్ నాయకుల సహకారంతో, రక్షణతో కూడిన నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి చేయుటకు పునరంకితం కావాలన్నారు. ఈ సంవత్సరం మణుగూరు ఏరియాలో అత్యంత ప్రతిభ కనబర్చిన ఇద్దరు ఉత్తమ అధికారులను, ఇద్దరు ఉద్యోగులను సన్మానించారు. అననతరం సింగరేణి పాఠశాల, ప్రవేట్ స్కూల్ విద్యార్థుల నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఎంత గానో అకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం బి. శ్రీనివాస చారి పికేఓసి 2 పీ వో ఎం. శ్రీరమేశ్ , ఏరియా రక్షణ అధికారిడి. వెంకట రామారావు,ఏజియఎం(ఐఈడి) సిహెచ్. రాంబాబు, ఏజెంట్ కేపియూజి జే. వేణు మాధవ్,ఎంఎన్జి ఓసి ఈ. శ్రీనివాస్, డిజిఎం(పర్సనల్) ఎస్ రమేశ్, డివై.సిఎంఓ డాక్టర్ జ్యోతిర్మయి , సిఎంఓఏఐ జనరల్ సెక్రటరీ వి.మధన్ నాయక్ , డిజిఎం(సివిల్) జి. శివ ప్రసాద్, డిజిఎం(ఎఫ్ అండ్ ఏ)ఎం. అనురాధ, డాక్టర్ శేషగిరి , డాక్టర్. టి. సురేశ్ , ఏరియా సెక్యూరిటీ అధికారి కే. శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ అధికారులు సింగు శ్రీనివాస్ , వి.రామేశ్వర రావు, అన్ని గనుల సంక్షేమ అధికారులు, జిఎం ఆఫీస్ సిబ్బంది, పిఏ టు జిఎం శ్రీ ఆర్.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని మైన్‌ల వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్23:**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో 136వ సింగరేణి ఆవిర్భావ సందర్భంగా యాజమాన్యం సింగరేణి వేడుకలు నిర్వహించకపోవడంతో నిరసనగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో అన్ని గనులపై కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మణుగూరు ఏరియా బ్రాంచ్ కార్యదర్శి వై. రాంగోపాల్ మాట్లాడుతూ అప్పటి సిఎండి ఖ్వాజా ఉన్నప్పటి నుండి సింగరేణి మొత్తం అన్ని ఏరియాలలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 23న సింగరేణి డే వేడుకలు ప్రారంభమై గత సంవత్సరం వరకు కొనసాగాయని అన్నారు. ఈ వేడుకలలో కార్మికులు, కార్మికుల కుటుంబాలు, కాంట్రాక్ట్ కార్మికులు, పరిసర ప్రాంత ప్రజలు ఆనందోత్సాహాలతో సింగరేణి డే ఉత్సవాలలో పాల్గొనే వారని, ఈ సంవత్సరం సింగరేణి యాజమాన్యం నిధులను తక్కువగా విడుదల చేసి కేవలం జిఎం ఆఫీసులకు మాత్రమే పరిమితం చేసిందని దీనివలన యావత్ సింగరేణి కార్మిక వర్గం అంతా నిరాశతో, అసంతృప్తికి లోనైనారని అన్నారు. కార్మిక వర్గం అంతా ఆహ్లాదంగా జరుపుకునే సింగరేణి డే ఉత్సవాలను పాత పద్ధతిలోనే కొనసాగించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేసినా స్పందించలేదని అన్నారు. సింగరేణి కి సంబంధించిన నిధులను సీఎస్ఆర్ పండ్ కింద కోట్ల రూపాయలను వెచ్చిస్తున్న కంపెనీ, ఎమ్మెల్యేలకు ఒక్కొక్కరికి రెండు కోట్ల రూపాయలు చొప్పున చెల్లిస్తూ, హైదరాబాద్ లో సీసీ కెమెరాలకు వెచ్చిస్తూ, చివరకు ఫుట్ బాల్ ల్ మ్యాచ్ లకు 10 కోట్ల రూపాయలను ఖర్చు చేసిన సింగరేణి యాజమాన్యం సింగరేణి వేడుకలకు నిధులు కేటాయించకపోవడం దారుణం అని అన్నారు. దీనికంతటికి అధికారులు, యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి అని అన్నారు. కార్మికులు కష్టించి పనిచేసే వేలకోట్ల రూపాయలు లాభాలను సంపాదించి పెడుతున్నా కోట్ల రూపాయలు లాభాల నుంచి పెట్టుబడి పేరుతో పక్కకు పెడుతూ వేల కోట్ల టర్నోవర్ చూపెడుతున్న కంపెనీ నిధుల లేమి అంటూ సింగరేణి ఉత్సవాలకు నిధులు కేటాయించక పోవడం తో కార్మికులు పూర్తిగా అసంతృప్తితో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మల్లెల రామ నరసయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మేకల ఈశ్వరరావు, జాయింట్ సెక్రటరీ పి పుల్లారావు, ఆఫీస్ బేరర్ గోలి గంగాధర్ రావు, ఫిట్ సెక్రటరీలు గుంపెనపల్లి శ్రీనివాసరావు, బి రవి కుమార్, ఆంతోటి రవికు మార్, శనిగరపు కుమారస్వామి, సాయి ప్రకాష్ చారి పాల్గొన్నారు.

## ఏసు బోధనలు ప్రతి ఒక్కరు ఆచరించాలి

**కారేపల్లి డిసెంబర్ 23 (ప్రభాతవార్త)**

ప్రభు యేసు అందరివాడని యేసు బోధనలో ప్రతి ఒక్కరు ఆచరించాలని ఏజీ సీఎం చర్చి పాస్టర్ ఎం ఏలియా అన్నారు. మండల పరిధిలోని చింతలపాడు చర్చిలో మినీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం నిర్వహించారు. కొవ్వొత్తులు వెలిగించి కేక్ కట్ చేసి ప్రేమ విందు చేశారు .అనంతరం ఈ సందర్భంగా పాస్టర్ మాట్లాడుతూ యేసు క్రీస్తు జననం ఈ విశ్వానికి శాంతి మార్గమని శత్రువుని సైతం ప్రేమించమని చెప్పిన యేసు బోధనలు ప్రతి ఒక్కరు ఆచరించారని. కుల మతాలకు అతీతంగా అందరూ జరుపుకునే పండుగ కిస్మస్ అని. ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా చేసుకునే ఈ పండుగ ప్రేమా శాంతి సోదర భావం పెంపొందిలా జరుపుకోవాలని అన్నారు. ప్రపంచం లోని క్రైస్తవులందరూ క్రిస్మస్ కోసంఎదురుచూస్తున్న రోజులివి కాంతిని ఆరాధించడమే క్రిస్మస్ బైబిల్





ప్రకారం విశ్వంలో మొదటి జన్మించినది. కాంతి ఆ కాంతిని నేనే అని క్రీస్తు ప్రకటించాడని తెలిపారు. మనిషిని మనిషి ప్రేమించాలి కరుణతో ప్రవర్తించాలని త్యాగబుద్ధితో నడవాలని మానవతతో మెలగాలని ఆయన ప్రభోధించాడని తెలిపారు మానవులకు ఏది చేయాలని బోధించాడు దాన్ని ఆచరించాడని చివరికి సాధారణంగానే మరణించాడని వారు తెలిపారు. పండుగ కాంతులు జీవితంలో నిండాలంటే మనలో క్రీస్తును నింపుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జాన్ వెస్లీ సత్యపాల్ థామస్ సైమన్ బెన్నీ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీలో మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

### గిద్దవారిగూడెం గ్రామ సర్పంచ్ వీసా

**కారేపల్లి డిసెంబర్ 23 (ప్రభాతవార్త)**

పంచాయతీలో మౌలిక పరిస్థితుల కల్పనే లక్ష్యంగా: గ్రామ అభివృద్ధి ఎజెండాగా పనిచేస్తామని గిద్ద వారి గూడెం గ్రామ సర్పంచ్ వీసాల వెంకటేశ్వర్లు అన్నారు. సింగరేణి మండలం గిద్ద వారి గూడెం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ వీసాల వెంకటేశ్వర్లు ఉపసర్పంచ్ దేగల ధనలక్ష్మి ఉపేందర్ అన్నారు . సింగరేణి మండలం గిదవారిగూడెం గ్రామంలో మంగళవారం వారు మాట్లాడుతూరాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాలని గ్రామ అభివృద్ధికి అందరి సహాయ సహకారాలు అవసరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీలకు ఇచ్చే నిధులను పెంచి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం నూతనంగా ఎన్నికైన పాలకవర్గం పనిచేస్తుందన్నారు. పంచాయతీలో రహదారి మార్గంపై వరద నీరు నిల్వ ఉండకుండా డ్రైన్లు ఉండేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం పి ఓ రవీంద్ర ప్రసాద్ పంచాయతీ కార్యదర్శి జి రమేష్ వార్డు సభ్యులు గోసి వెంకటకృష్ణ జర్పుల రాజు ని మ్మల వరలక్ష్మి మ్రపాయం రేవతితెరగర్ల రామారావుకెకోత్ సునీతకల్లి శ్రీ వంశీ



# పేరు మారిన..గ్రామీణ ఉపాధి.

**వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవకా మిషన్ గ్రామీణ్ (వీ.బీ జీ రామ్ జీ )**

**రాష్ట్రాలకు నిధులు కేటాయింపు మేరకే పనులు జరిపించుకోవాలి.**

**కేంద్రం నిర్దేశించిన ప్రాధాన్యతలు ఈ పథకం స్వరూపం మారిపోయే అ వకాశం.**

**ఏన్కూరు, డిసెంబర్ 23, (ప్రభాతవార్త ):**

2005 నాటి యూపీఏ1.ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం పేరిట..గ్రామీణ కుటుంబాల వారికి సాలీనా వంద పని దినాలు ఉపాధి హామీ చేస్తూ ఒక పథకాన్ని ప్రవేశపెట్టింది.దాని కింద అర్హులైన గ్రామీణ పేదల కు వారు పనిని కోరిన 15 రోజుల్లోగా ఉపాధిని కల్పించవలసి ఉంటుంది.గ్రా మీణ పేదలకు..వారికి రోజువారి కూలీ పనులు దొరకని రోజుల్లో..వారికి ఉ పాధిని కల్పించడం ద్వారా..వారు కొనుగోలు శక్తిని..మార్కెట్ డిమాండ్ ను కాపాడడం ఈ పథకం లక్ష్యం..ఇప్పుడు గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు.. వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవకా మిషన్ గ్రామీణ్ (వీ. బీజీ రామ్ జీ)గా గురువారం లోక్ సభలో విపక్షాల నిరసనల హోరు మధ్య బిల్లు ఆమోదం లభించింది.పేరు ఒక్కటే మార్చుకుంటే ప్రభుత్వాలు మారిన ప్పుడల్లా పథకాల పేర్లు మార్చడం మామూలేగా అని సరి పెట్టుకునే వీలుంది. కానీ ఆ పథకంలోని విధివిధానాలు మారిపోనుండటమే ప్రస్తావించుకోవలసి ఉంది.ఎంతోమంది గ్రామీణ పేదలు ఉపాధి కూలీలుగా తమ జీవన విధానా న్ని విజయవంతంగా మార్చుకోగలిగారు.అంటే కొంతలో కొంత ఆర్థికంగా ఐదువేళ్లు వారి కుటుంబానికి నోట్లోకి చేరాయి.చాలామంది పొలం పనులకు వెళ్లేవారు కూడా ఉపాధి కూలికి వెళ్లి పొట్ట పోసుకున్నారు.ఉపాధి కల్పన పథక ము..కొన్ని చిన్న చిన్న అంశాలలో కాస్త వెసులుబాటు ఉన్న గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి చెందాయనే అంచనా ఉంది.గత 20 ఏళ్లలోను గ్రామీణ మౌలిక వసతుల కల్పనలో గణనీయమైన మార్పులను గుర్తించి ఎప్పటికప్పుడు ప్రతిపాదనలు..అంచనాల మేరకు నిధులు కేటాయింపు వేగంగా జరిగి గ్రామాల అభివృద్ధి బాగా జరిగిందన్న అభిప్రాయం సర్వత్ర వ్యక్తం అయింది.కొత్తగా.. మహాత్మా గాంధీ పేరును..వీబిజీ రామ్ జీ పేరిట మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త విధి విధానాలను రూపొందించింది.అవన్నీ గతం కన్నా భిన్నంగా ఉండడంతోనే అసలు చిక్కుకొచ్చి పడింది.ఉపాధి దినాలను100 నుంచి 125కి పెంచడం బాగానే ఉంది.కానీ మిగిలిన షరతులు అన్నిమాత్రం మెరుగైన ఉపాధి కల్పించే స్థాయిలో లేవు.గతంలో మొత్తం అంతా కేంద్రమే భరించేది.ఇప్పుడైతే రాష్ట్రాల వారీ కొంత మేరకు కేంద్రం నిధులు సమకూరుస్తుంది. ఆ నిధులు ఉన్నంతవరకే ఎలాంటి ఉపాధి ప నులైనా జరిపించుకోవచ్చు.రాష్ట్రాలకు నిధులు కేటాయింపు మేరకే పనులు జరిపించుకోవాలి.తప్పితే అంతకన్నా నిధులు ఎక్కువ అవసరమైతే ఆ సొ మ్మును రాష్ట్ర ఖజానా నుంచే ఖర్చు పెట్టుకోవలసి ఉంటుంది.ఇవన్నీ గ్రామ పంచాయతీ అవసరాలకే ఖర్చు చేయాలి.ఏమాత్రం తేడా ఉన్నా నిధులు ఆగిపోతాయి.వ్యవసాయ సీజన్ లో ఉపాధి హామీకి హాలిడే ప్రకటించాలన్న ని బంధన కొత్తగా చేర్చాయి.గతంలో ఇలాంటి హామీ లేనందున వ్యవసాయ కూలీలు ఎవరు అందుబాటులో ఉం డేవారు కాదు.కొత్త విధానాన్ని బట్టి వ్యవసాయ కూలి పనులకు అవసరమై నంత మేరకు కూలీలు దొరుకుతారు.ఇదొక్కటే మంచి మార్పు.గతంలో వ్యవ సాయ కూలీలు దొరక్క కొత్తగా వచ్చే వారికి కూలి రేట్లు పెంచి తీసుకోవడంలో రైతులకు ఎక్కువ సాగు ఖర్చయ్యేది.అంతేకాదు కూలీలు దొరకని సందర్భం లో యాంత్రిక వ్యవసాయం వైపు రై తులు దృష్టి సారించారు.అంతకు ముం దు ఈఉపాధి హామీ పథకం ఉనికిలో లేని సమయంలో గ్రామీణ ప్రాంతాలలో కి యంత్రాలు వస్తేనే పేదలు ఉద్యమించే వారు. కొన్ని అధికారి గణాంకాలు తీసుకుంటే..పేదరికం తగ్గిందన్న మాటకు..ప్రత్యామ్నాయంగా గ్రామీణ ఉపాధి పథకానే గుర్తుచుకోవాల్సి వస్తుంది.అలాంటి ఆపథకానికి తూట్లు పొడవడా నికి ఏవిపక్ష నాయకుడు కానీ రైతులు కానీ అంగీకరించారు.సర్పంచులను అ డిగిన ఇదే చెబుతారు.కానీ కేంద్ర పాలకులు రూపురేఖావిలాస్తాలతో సహా స రేగాను మార్చాల్సిందేననే ధోరణి వ్యక్తం చేస్తున్నారు.ఈ పథకములో అమ లు క్రమంలో బయటపడిన డొల్లత ను కానీ.లోపాలు కానీ లేవని అనుకోలే ము.అలా అని ఉపాధి పథకానికి 90 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వాలే సమ కూర్చుకోవాలని ప్రతి పాదించడం అం టే..ఒక కాలు విరగ గొట్టడమే అవుతు ంది.నిధులుంటే సరే సరి..ఆపథకము..పథకం వల్ల కలిగే ప్రయోజనాల పరి స్థితి కుంటి నడకే !తాజాగా ఉపాధి హామీ పథకం వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ ఆజీవికా మిషన్ (వీ. బీ.జీ రామ్ జీ )గా మారుతుంది. ఈ పథకానికి మంగళం పాడేందుకు పేరు మార్పు పథక విధి విధానాల మా ర్పు పని..అధికార పక్షం అంటుందని..కాంగ్రెస్ తదితర విపక్షాల నేతలు విమ ర్శిస్తున్నారు.పేదల సంక్షేమం..ఉపాధి పెంపు కోసం బిల్లును తాజాగా ప్రవేశ పెట్టినట్లు ప్రభుత్వం చెబుతోంది.అధికార పక్షం చేసే అంశాలపై తనదైన శైలి లో కొన్నింటిని ప్రశంసిస్తూ..కొన్నింటిని ఆమోద ముద్ర వేస్తూ వచ్చిన కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ మాత్రం ఈ పథకంలో మహా త్మా గాంధీ పేరును తొలగించ డం..పథకానికి దాదాపు స్వస్తి చెప్పే ఆలోచన తో చేస్తున్న మార్పులని వ్యతి రేకించారు.గ్రామీణ పేదలకు జీవనోపాధి భద్రత..వలస తగ్గింపు..గ్రామీణ మౌ లిక వసతుల అభివృద్ధి సాధన అనే మూల సూత్రాలతో అమలవుతున్న ఉ పాధిని ఏక మొత్తంగా మార్పు చేయడం తగదని కాంగ్రెస్ ఎంపీలు ముక్తకం ఠంతో ప్రభుత్వాన్ని కోరారు.కొత్త బిల్లు ప్రకారం కేంద్రం..రాష్ట్రాలు..కేంద్ర పాలి త ప్రాంతాలు 60:40 దామాషాలో ఖర్చులు భ రించుకోవాలి.ఉత్తరాఖండ్.. హిమాచల ప్రదేశ్..జమ్మూ కాశ్మీర్ తో సహా ఈశాన్య..హిమాలయన్ రాష్ట్రా లు మాత్రం10 శాతం నిధులు సమకూర్చుకోవాలి. ఈ పథకం అమలు పర్యవేక్షణ కేంద్ర గ్రామీణ ఉపాధి హామీ కౌన్సిల్..రాష్ట్ర గ్రామీణ ఉపాధి హామీ కౌ న్సిల్లు పర్యవేక్షి స్తాయి.సాగు సీజన్లో పరిస్థితులను బట్టి వాటిని రాష్ట్ర ప్రభు త్వాలే తాత్కాలికంగా నిలిపివేసుకోవచ్చు.మహిళలు వృద్ధులు పిల్లలకు ప్ర త్యేక కూలి రేట్లు ప్రభుత్వమే ప్రతిపాదిస్తోంది.దరఖాస్తు చేసుకున్న 15 రోజు లు లోపల ఉపాధిని కల్పించలేని పరిస్థితుల్లో వారికి రోజు వారి నిరుద్యోగ భృతిని చెల్లించాల్సి ఉంటుంది.ఇలా కొత్త విధానాలను..అవ కాశాలను వెసు లుబాటు చూపింది.ఏమైతేనేం కేంద్రం నిర్దేశించిన ప్రాధాన్యతలు ఈ పథకం స్వరూపం మారిపోయే అవకాశం ఉంటుందని పలువురు చేస్తున్న విమర్శల గూర్చి కేంద్రం పునరాలోచన చేయాల్సి ఉంటుంది.



## కల్వరి గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు దుప్పట్లు పంపిణీ

### ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం కామేపల్లి సర్పంచ్ అజ్మీర బుల్లి

**కామేపల్లి, డిసెంబర్ 23 (ప్రభాతవార్త):**

కల్వరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కామేపల్లి క్రాస్ రోడ్డు లో ఆటో డ్రైవర్లు 43 మందికిపాస్టర్ ఎన్నమాల శ్యాంసుందర్ ప్రసూ ష దంపతుల ఆధ్వర్యంలో మంగళవారం దుప్పట్లను పంపిణీ చేశారు.సర్పంచ్ అజ్మీ ర బుల్లి హరి నాయక్ చేతుల మీదుగా వాటిని పంపిణీ చేశారు.క్రిస్మస్ పండుగ ను పురస్కరించుకొని ఆటో డ్రైవర్లకు వా రు దుప్పట్లతో పంపిణీ చేశారు.ఈ సంద ర్భంగా సర్పంచ్ బుల్లి హరినాయక్ కల్వరి గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు.తొలుత క్రిస్మస్ కేకు కట్ చేసి శుభాకాంక్షలు తె లిపారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియ న్ ప్రతినిధులు,ఆటో డ్రైవర్లు, స్థానికులు పాల్గొన్నారు.

